# మనం

f t /manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
31-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 272
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, సోమవారం, తిథి : విదియ సా.10.23 వరకు, నక్షత్రం: కృత్తిక, ఉ:04.42 వరకు, వర్జ్యం: సా.07.59-09.34 వరకు, దుర్ముహూర్తం: సా.12.22-01.08 వరకు, రాహుకాలం: ఉ.07.42-09.08 వరకు



## వందే సాధారణ్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..

వివరాలు.. 2లో



## గ్యారేజీలో మంటలు

22 బస్సులు దగ్ధం

పూర్తిగా కాలి బూడిదైన 18 బస్సులు

మరో నాలుగు బస్సులు మాత్రం మంటలు అంటుకొని పాక్షికంగా దెబ్బ తిన్నాయి

**బెంగళూరు, అక్టోబర్ 30 :** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గ్యారేజీలో మంటలు చెలరేగడంతో 22 బస్సులు దగ్ధమయ్యాయి. వీరభద్రగనగర్‌లోని గ్యారేజ్‌లో బస్సులకు వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో ..మిగతా 2లో

# తస్మాత్ జాగ్రత్త!




## ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై దాడి.. ఇది నాపై జరిగిన దాడి : సీఎం కేసీఆర్

మనం సమస్యల మీద యుద్ధం చేస్తున్నాం

ప్రజలు గెలిపిస్తే గెలిచాం.. చేతనైనకాడికి సేవ చేశాం

ఎన్నడు మనం హింసకు దిగలేదు

ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలి..

ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తాం

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

### ఎంతో అభివృద్ధి సాధించాం

తెలంగాణ మినహా ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంట్ లేదు

తలసరి ఆదాయంలో టాప్ : సీఎం కేసీఆర్

**నిజామాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఈ చేతగాని దద్దమ్మలు, వెధవలు పని చేసే చేతగాక, ఎన్నికలు ఫేస్ చేసే దమ్ము లేక హింసకు, దాడులకు దిగజారుతున్నారు అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కత్తులు పట్టి మా అభ్యర్థుల మీద దాడి చేస్తున్నారు. కత్తి పట్టుకొని పొడవాలంటే ఇంత మంది మి ఉన్నాం.. మాకు చేతులు లేవా..? మొండిదో లండిదో మాకో కత్తి దొరకదా..? ఒక వేళ మాకు తిక్కనే రేగితే.. దుమ్ము దుమ్మే రేగాలి ఈ రాష్ట్రంలో. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాను. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

దురదృష్టం ఏంటంటే.. చేతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెధవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారని కేసీఆర్ మండిపడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడ హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదని చెప్పారు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మేమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని ..మిగతా 2లో



## సుస్థిర ప్రభుత్వం వల్లే వేగంగా దేశాభివృద్ధి

రూ.5,950 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన

**మెహసానా, అక్టోబర్ 30 :** ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే దేశంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని గుజరాత్‌లో ..మిగతా 2లో

## వీధి పోరాటాలు వద్దు..




న్యాయవ్యవస్థను నమ్ముకోండి

దేశ పాలనా యంత్రాంగాన్ని శానిటైజ్ చేసి పవర్ బ్రోకర్లను లేకుండా చేశాం

ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్

వివరాలు.. 2లో



## నో బెయిల్

సుప్రీంకోర్టు సిసోడియాకు లభించని ఊరట

మరో ఆరు నెలలు జైల్లోనే!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 :** ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు నిరాశే ఎదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కేసు విచారణను 6-8 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఐ, ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ..మిగతా 2లో

# కత్తి కలకలం



## ఎంపి కొత్తపై హత్యాయత్నం

కడుపులో గుచ్చుకున్న కత్తి.. అప్రమత్తమైన గన్‌మెన్

పోలీసుల అదుపులో నిందితుడు

ఒక్కసారిగా జిల్లాలో అలజడి

హుటాహుటిన ఆసుపత్రికి మంత్రి హరీష్

ఆసుపత్రిలో పరామర్శించిన ముఖ్యమంత్రి కేసీఆర్



**సిద్దిపేట, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి):** దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో హత్యాయత్నం సంఘటన జిల్లాలో కలకలం రేపింది. ప్రశాంతంగా సాగుతున్న ప్రచారంలో దుండగుడు కత్తి దూసాడని తెలుసుకొని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఇప్పటి వరకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రచారంలో హత్యాయత్నానికి ప్రయత్నించడం అన్ని రాజకీయ పార్టీలను, ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీని తీవ్ర భయాందోళనలకు గురి చేసిందనే చెప్పవచ్చు. రోజు వారి ప్రచారంలో భాగంగా ..మిగతా 10లో

## ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే గెలుపు



సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీడ్కోలు చెప్పనున్నారు

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న ముఖ్యనాయకులు

బీఆర్ఎస్ అవినీతి అక్రమాలకు పరాకాష్ట

**హుజూర్‌నగర్, అక్టోబర్ 30 (మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ 50సంవత్సరాల క్రితం నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై మాట్లాడం సిగ్గు చేటని వేల కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ సంవత్సర కాలంలోనే పిల్లలర్లు కృంగిపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలకు పరాకాష్ట అన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో సంవృద్దిగా నీరు ఉన్న రైతులు సాగు చేస్తున్న పంట ..మిగతా 2లో



## పులా్వామాలో మళ్లీ ఉగ్రదాడి..

వలసకూలీపై కాల్పులు

**జమ్ము, అక్టోబర్ 30 :** జమ్ముకశ్మీర్‌లో మళ్లీ ఉగ్రతూటా పేలింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కూలీపై దుండగులు కాల్పులు జరిపారు. పుల్వామాలో ఈ ఘటన జరగగా.. బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. క్రికెట్ ఆడుతున్న ఇన్‌స్పెక్టర్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపి మరుసటి రోజే ఈ ఘటన జరగడం కలకలం రేపుతోంది. పుల్వామాలోని తుమ్చి నౌపోరా ప్రాంతంలో యూపీకి చెందిన వలస కూలీపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. మృతున్ని ముఖేష్‌గా గుర్తించాం. ఆ ..మిగతా 2లో

## కాంగ్రెస్‌తో దోస్తీ..

ఎన్నికల్లో పోటీకి టిజేఎస్ దూరం

కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడానికి ఓకే చెప్పా

కాంగ్రెస్ ముందు ఆరు అంశాలను పెట్టాం: కోదండరామ్

వివరాలు.. 2లో





## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఎన్నికల కోసం తెలంగాణ కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ఏఐసీసీ అగ్రనేతలతో ప్రచారంలో దూకుడు పెంచిన హస్తం నేతలు తాజాగా మహిళా ఓటర్లపై ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ పర్యటించబోతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నా రు. మధ్యాహ్నం 3 గంటలకు దేవరకద్రకు చేరుకుని మహిళలతో ..మిగతా 2లో

### మంచిమాట

శత్రువు నిన్ను ఎంత బాధపెట్టినా
శత్రువు ముందు బాధపడకు
ఎందుకంటే నీ బాధ వారికి ఇంకా
సంతోషాన్ని ఇస్తుందే కానీ
కనికరించేలా చేయదు కష్టమో,
నష్టమో నవ్వుతూనే ఉండు నీ నవ్వే
వారి గుండెలో మంట పెట్టేది.

శుభోదయం

## మాట ఇస్తున్నా తప్పేది లేదు..



వివరాలు.. 2లో

పాలేరుకి ఆరు గ్యారెంటీలకు గ్యారెంటీ ఇస్తున్నా

ఎమ్మెల్యే అయిన ఏడాదిలోనే అమలు చేసి చూపిస్తా

కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



## నేడు హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్

సభాస్థల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి 2





## గెలుపు మనదే

బిఆర్ఎస్ పట్ల ప్రజలు విసిగిపోయారు

కాంగ్రెస్ వాపును చూసి బలుపు అనుకుంటోంది

బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** కేసీఆర్ ప్రభుత్వం పట్ల ప్రజలు ..మిగతా 2లో

## ఊగిసలాటలో.. కౌన్సిలర్‌లు..?



వివరాలు.. 6లో

## గ్యారేజీలో మంటలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ దుర్ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. పార్కింగ్ చేసిన బస్సులకు వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పు రవ్వలు చెలరేగి.. అవి మిగతా వాహనాలకు వ్యాపించడం వల్లే భారీ నష్టానికి దారితీసిందని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం సమయంలో అక్కడ పెద్ద ఎత్తున మంటలు, పొగలు వ్యాప్తి చెందాయి. గ్యారేజీలో మొత్తం 35 బస్సులు ఉండగా.. ఈ ప్రమాదంలో 22 బస్సులకు మంటలు అంటుకున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. వీటిలో 18 బస్సులు పూర్తిగా కాలి బూడిదైనట్లు చెప్పారు. మరో నాలుగు బస్సులు మాత్రం మంటలు అంటుకొని పాక్షికంగా దెబ్బతిన్నాయని వివరించారు. గ్యారేజీ బహిరంగ ప్రదేశంలో ఉండటంతో మంటలను గమనించిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకొని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించి స్పష్టమైన కారణాలు తెలుసుకొనేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## నో బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

ఎస్వీ రాజు హాజరయ్యారు. మనీష్ సిసోడియా తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తమ వాదనలను వినిపించారు. రూ.338కోట్ల బదిలీకి సంబంధించి సందేహాస్పదమైన కొన్ని అంశాలున్నందవల్లే బెయిల్‌ను తిరస్కరించామని జస్టిస్ ఖన్నా అన్నారు. విచారణ నెమ్మదిగా సాగితే సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. తాజా తీర్పుతో సిసోడియాకు మరో ఆరు నెలల పాటు జైలులోనే ఉండనున్నారు. అయితే, ఢిల్లీలో మద్యం విధానంలో అవకతవకలు, మనీల్యాండరింగ్ కేసులో అరెస్టయిన సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల ప్రారంభంలో తన తీర్పును రిజర్వ్ చేసింది. సీబీఐ, ఈడీ దాఖ లు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో బెయిల్ కోసం దరఖాస్తు చేశారు. ఆయన బెయిల్ పిటిషన్‌పై అక్టోబర్ 17వ తేదీతో వాదనలు ముగి శాయి. సిసోడియాను నిరవధికంగా జైల్లో ఉంచడం సాధ్యం కాదని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు.. అదే సమయంలో విచారణకు ఎంత సమయం పడుతుందని దర్యాప్తు సంస్థలను ప్రశ్నించింది. కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో మద్యం కుంభకోణంలో అరెస్టయిన సిసోడియా అప్పటి నుంచి జైల్లోనే ఉన్నారు. అరెస్టయిన సమయంలో ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో సిసోడియా ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సంగతి తెలిసిందే.

## పుల్వామాలో మళ్లీ ఉగ్రదాడి..

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాం. అని పోలీసులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో పుల్వామాలో జరిగిన రెండో ఉగ్రదాడి ఇది. ఆదివారం ఈద్గా ప్రాంతంలో క్రికెట్ ఆడుతున్న ఇన్‌స్పెక్టర్ మస్రూర్ అహ్మద్ వానీపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.

## 'వందే సాధారణ్' రైళ్లు వచ్చేస్తున్నాయ్

ముంబయి, అక్టోబర్ 30 : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ రైళ్లు దేశంలోని పలు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలను అనుసంధానిస్తూ సర్వీసులను అందిస్తున్నాయి. ఇప్పటి వరకు 34 వందే భారత్ రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. త్వరలో వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. ఈ క్రమంలోనే రిజర్వేషన్లేని ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా 'వందే సాధారణ్' రైళ్లను భారతీయ రైల్వే తీసుకొస్తోంది. ఈ వారంలో వీటి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇందుకోసం వందే సాధారణ్ రైలు ముంబయిలోని వాడి బండర్ యార్డుకు చేరుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. వందే సాధారణ్ గురించి మరిన్ని విశేషాలు... వందే భారత్ రైళ్ల తరహాలోనే వీటిని కూడా డిజైన్ చేశారు. ఇందులో మొత్తం 22 కోచ్లు ఉంటాయి. వీటిలో ఎనిమిది అన్ రిజర్వుడు బోగీలు, 12 స్లీపర్ బోగీలు కాగా, మిగిలిన రెండు లోకో మోటివ్లు. పుష్-పుల్ విధానంలో రైలు పనిచేస్తుంది.

ఒకేసారి 1,800 మంది ప్రయాణించవచ్చు. గంటకు 130కి.మీ వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. వీటిలో ఏసీ కోచ్‌లు, ఆటోమేటిక్ డోర్లు ఉండవు. బోగీల లోపల అధునాతన సాంకేతికతో కూడిన వసతులుంటాయి. తొలి రైలును ఢిల్లీ-ముంబయి మధ్య నడపనున్నారు. రెండో రైలును ఎర్నాకుళం-గువాహటి మధ్య ప్రారంభించనున్నట్లు సమాచారం. తొలిదశలో ఐదు మార్గాల్లో వీటిని ప్రారంభించనున్నారు. తర్వాత మరో 30రూట్లలో వీటిని ప్రవేశపెట్టాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ కోచ్‌లను తమిళనాడులోని పెరంబూరులో ఉన్న ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్)లో డిజైన్ చేశారు. మూడు విభిన్న సాంకేతికతలతో మొత్తం 400వందల వందే సాధారణ్ కోచ్‌లను తయారు చేసేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది.

## సుస్థిర ప్రభుత్వం వల్లే వేగంగా దేశాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మెహసానా జిల్లాలో రూ.5,950 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. కచ్చితమైన నిర్ణయంతో గుజరాత్ ప్రజలు కొన్నేళ్లుగా సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని ప్రధాని అన్నారు. మీరు నన్ను ప్రధానిగా కంటే మీ నరేంద్రభాయ్‌గానే ఎక్కువగా ఆదరిస్తారు. మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేశాడంటే.. తప్పకుండా దాన్ని నెరవేరుస్తాడని మీ అందరికీ తెలుసు. గత కొన్నేళ్లుగా గుజరాత్‌లో పెద్ద ప్రాజెక్టులను నిర్మాణం, అభివృద్ధి పనుల్లో వేగం వెనుక మీరు ఎన్నుకున్న సుస్థిర ప్రభుత్వం ఉంది. దేశం కూడా వేగంగా అభివృద్ధి చెందుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందంటే.. దానికి కారణం కేంద్రంలో కచ్చితమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు అవకాశం కల్పించిన ప్రజాశక్తి అని తెలిపారు. అంతకుముందు బనస్కాంత జిల్లా అంబాజీ నగరంలో ఉన్న అంబా ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు. అంబాజీలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రజలు, బీజేపీ కార్యకర్తలు రోడ్డు ఇరువైపులా నిలబడి ఘన స్వాగతం పలికారు.

## నేడు తెలంగాణకు ప్రియాంక గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం అవుతారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లపై అక్కడ ప్రచారం చేస్తారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు కొల్లాపూర్ నియోజవర్గ కేంద్రంలో నిర్వహించే పాలమూరు ప్రజాభేరి సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

# తస్మాత్ జాగ్రత్త



(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా..? అంటూ నిప్పులు చెరిగారు కేసీఆర్. ఈ పదేండ్లలో ఎన్నో ఎన్నికలు జరిగాయి.. ఎన్నడు మనం హింసకు దిగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజలు గెలిపిస్తే గెలిచినం.. చేతనైన కాడికి ప్రజలకు సేవ చేసినం తప్ప.. దుర్మార్గమైన పనులు చేయలేదు. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ దాడులను ఆపకపోతే సెల్ఫ్ కంట్రోల్ చేసుకోకపోతే మాక్కూడా దమ్మున్నది. మేం కూడా అదే పనికి ఎత్తుకుంటే మీరు ఎక్కడ కూడా మిగలరు. దుమ్ము కూడా మిగలదని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మేం పదవుల్లో ఉన్నామని, మాకు బాధ్యతలు ఇచ్చారని, తిరిగి ప్రజలకు సేవ చేసే పనిలో ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు. కరెంట్ ఎట్ల రావాలి.. నీళ్లు ఎట్ల రావాలి.. నిజాం సాగర్ ఎట్ల నిండాలని పంటలు ఎట్ల పండాలి.. పండిన పంటలను ఎట్ల కొనుగోలు చేయాలి అనే పనుల్లో మేం ఉంటే.. మీరేమో ఈ దుర్మార్గమైన పని చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఎజెండా చెప్పండి మీకు దమ్ముంటే.. ప్రజల ముందుకు రండి.. మీ వాదన ఏంటో చెప్పండి. మా వాదన మేం చెప్తం.. ఎవర్ని గెలిపిస్తే వారు పని చేయాలి. లేకుంటే ఎవడికున్న పని వాడు చేయాలి. ఎద్దో, ఎవుసమో ఏదున్నదో అది చూసుకోవాలి. కానీ లంగచాతలు ఏంది..? గూండాగిరి ఏంది..? కత్తులు పట్టి పొడిచేది ఏంది..? అని కేసీఆర్ నిలదీశారు. గన్‌మెన్ అప్రమత్తంగా ఉండటంతో ప్రభాకర్ రెడ్డి ప్రాణాలు బతికాయని కేసీఆర్ తెలిపారు. పాపం గన్మెన్కు కూడా దెబ్బ తగిలింది. మొత్తానికి మోసం తప్పింది.. ఆయన ప్రాణాలకు ఆపాయం లేదు. ఈ రకమైన దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ మేధావి లోకం, పెద్దలు, రాష్ట్ర శ్రేయస్సు కోరేవారందరూ కూడా ఈ దుర్మార్గాలను, హింస రాజకీయాలను ఖండించాలని బాన్సువాడ నుంచి అప్పీల్ చేస్తున్నా. పిరికిపందలు, చేతకాని వారే ఈ పని చేస్తరు తప్ప చేతనైన మొగోడు ఎవరు కూడా ఈ పని చేయడు. తస్మాత్ జాగ్రత్తా.. అని హెచ్చరిస్తున్నానని చెప్పి కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

**ఎంతో అభివృద్ధి సాధించాం: సీఎం కేసీఆర్**

జుక్కల్: ఎన్నికల్లో చాలా ఆలోచించి తెలంగాణ ప్రజలు ఓటు వేయాలని జుక్కల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కోరారు. ఎవరో చెప్పారని ఆగమాగం కాకుండా సొంత విచక్షణతో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు పదేళ్ల కింద మన పరిస్థితి ఎలా ఉండేది? ఇవాళ మన పరిస్థితి ఎలా ఉంది? తెలంగాణలో ఒకప్పుడు నీరు, కరెంటు లేని పరిస్థితులు చూశాం. ఇప్పుడు తెలంగాణలో మినహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంట్ లేదు. గతంలో రాష్ట్రం నుంచి ఎందరో వలస వెళ్లేవారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇవ్వకుండా ఆలస్యం చేసింది. నేను ఆమరణ నిరాహార దీక్షకు దిగిన తర్వాతే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. పదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి సాధించాం. మహారాష్ట్ర మనకంటే పెద్ద రాష్ట్రం. ఆర్థికంగా మెరుగ్గా ఉన్న అనేక నగరాలు మహారాష్ట్రలో ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ ఇప్పటికి రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు. మహారాష్ట్ర, కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలు ఇస్తుందే తప్ప వాటిని అమలు చేసే విధానం లేదు. రైతుబంధు పేరుతో ప్రజల డబ్బు వృథా చేస్తున్నామని విపక్ష నేతలు అంటున్నారు. రెండు దఫాల్లో రూ.37వేల కోట్లు రుణమాఫీ చేశాం. భారాస ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చింది. ఎస్సీలను బాగు చేసేందుకే దళితబంధు తీసుకొచ్చాం. తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా రాష్ట్రంలో ప్రతిఒక్కరూ కలిసి ముందుకెళ్లాలి. అభివృద్ధే మన లక్ష్యం కావాలి.. మరింత ప్రగతి సాధించాలి'' అని కేసీఆర్ అన్నారు.

## గెలవడం చేతగాక కత్తులతో దాడులా..? సీఎం కేసీఆర్

మెదక్ : కాంగ్రెస్ పార్టీ దద్దమ్మలు ప్రజల చేతిలో గెలవడం చేతగాక.. దాడులకు పాల్పడుతున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై కత్తులతో దాడి చేశారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లాలోని నారాయణ్ఖేడ్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రభాకర్ రెడ్డి శరీరంలోకి మూడు ఇంచుల లోతులో కత్తి దిగింది అని కేసీఆర్ తెలిపారు. దేవుని దయ వల్ల ఆయన ప్రాణానికి అపాయం లేదు. మన కార్యకర్తలు రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మనసు బాగా లేకున్నా.. కనీసం కనబడి నమస్కారం పెట్టి పోదామని చెప్పి ఇంత దూరం వచ్చాను. హైదరాబాద్ వెళ్లి ప్రభాకర్ రెడ్డి పరామర్శించాలి. అన్యథ భావించొద్దు.. ఎన్నికల అనంతరం మీకు కావాల్సినవన్నీ మంజూరు చేయిస్తాను. ఈ చేతగాని కాంగ్రెస్ దద్దమ్మలు.. ఇదే హింస అనుకుంటే.. మాకు తిక్కరేగితే ఏం జరుగుతదో ఊహించుకోవాలి. హింసకు తెగబడుతున్నారు. ఈ హింసను ఖండిస్తున్నాను. అభ్యర్థుల మీద కత్తి పోట్లు ఏంటి.. మొండి కత్తో.. లండికత్తో మనకు దొరకదా..? అదే పని మనం చేయాలనుకుంటే చేయలేమా..? పది సంవత్సరాల నుంచి మీరు చూస్తున్నారు.. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ప్రజలకు పనులు చేశాం. పేదలను, అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నాం. తొమ్మిదేండ్ల నుంచి ఒక్క కర్ఫ్యూ లేదు. కరువు లేదు.. బ్రహ్మాండంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతా ఉంటే కండ్లలో నిప్పులు పోసుకుని, మన మీద దాడులు చేస్తున్నారు. ఇటువంటి దాడులను తిప్పికొట్టాలంటే మనం ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలి.. కండ్లు తెరిపించాలి అని ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ చరిత్రలోనే మంచి నాయకుడు ఉన్నారని కేసీఆర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మీ కోసం పరితపిస్తున్నాడు. తండాలకు రోడ్లు వేసుకున్నాం. 100 తండాలను గ్రామ పంచాయతీలు చేసుకున్నాం. పోడు భూములను పంపిణీ చేసుకున్నాం. ఈ కార్యక్రమాలు గతంలో జరగలేదు. ఇవన్నీ మంచి పనులు జరిగాయి కాబట్టి.. గతం కంటే భారీ మెజార్టీతో భూపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కేసీఆర్ కోరారు.

# ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌దే గెలుపు

(మొదటిపేజీ తరువాయి)

పొలాలకు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ రైతులకు క్షమాపన చెప్పాలన్నారు. సోనియాగాంధీ దయవల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఎన్నికలు జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని 2024మేలో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపడతారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అగడాలు, అవినీతి అక్రమాలు పరాకాష్టకు చేరాయని పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వ ప్రైవేటు భూములను అడ్డుకోవడంతో పాటు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అవినీతి అక్రమాలను మొత్తం బయటకి తీస్తామని హెచ్చరించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మండలలాలో ముఖ్యప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, సోసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎండీ. నిజాముద్దీన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగ రి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మినాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటే శ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజ య్, కడియాల రామకృష్ణ, పులిచింతల వెంకట్‌రెడ్డి, దుగ్గి వర్మ, మహే ష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.



# మాట ఇస్తున్నా తప్పేది లేదు..

నేలకొండపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు గ్యారెంటీ ఇస్తున్నానని ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే అమలు చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నేలకొండపల్లి మండలంలోని ఆచర్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాటం నృత్యాలు, పూలమాలలతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మీకు తెలుసు గత పదేళ్లుగా నన్ను చూస్తూ వస్తున్నారు. నేను మాట ఇచ్చానంటే అది చేసి చూపిస్తా, అందుకోసం ఎక్కడిదాకా అయినా వెళ్తా! మీ సాక్షిగా చెబుతున్నా పాలేరు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న నన్ను గెలిపించండి. మీ దీవెనలతో కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా నేను గెలిచిన ఏడాదిలోనే పాలేరు నియోజకవర్గానికి ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తా. ఇది పాలేరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తన స్పష్టమైన హామీగా చెబుతున్నానన్నారు. అందులో ప్రధానంగా పరిపాలన మౌలిక సదుపాయాల్లో భాగంగా ఆర్సీసీ వాల్ నిర్మాణం ద్వారా మున్నేరు వరదలకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు. రూరల్ మండలంలో లేఔట్ల క్రమబద్ధీకరణ, పాలేరులో కొత్త బస్ టెర్మినల్, బచ్చోడు, బీరోలు, బంగ్లా రూట్ వంటి బస్ సర్వీసులు పునరుద్ధరణ చేస్తానన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన అర్హులైన యువతకు ప్రతి ఏటా జాబ్ మేళ, మత్స్య పరిశోధన కేంద్రంకు కావాల్సిన శిక్షణ గదులు, ఆడిటోరియం నిర్మాణం, ప్రతి మండలంలో యువత కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్కు స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తానన్నారు. అధ్వాన్యంగా ఉన్న ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రులను 50 పడకల ఆసుపత్రులుగా మార్పు చేయిస్తా. తండాలకు కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కేంద్రాలుగా డెడికేటెడ్ అంబులెన్సు సర్వీస్ ఏర్పాటు చేయిస్తానన్నారు. సీతారామ ప్రాజెక్టు, కెనాల్ పనులు పూర్తి చేసి తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలల్లో ఆయకట్టు విస్తరణ, పూర్తిస్థాయిలో మద్దులపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి, పాలేరు చేపల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన చేస్తానని మాట ఇస్తున్నా అన్నారు. మండలంలో కేవలం శంకుస్థాపనతో నిలిచిపోయిన ఎస్సీ ఎస్టి బిసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేయిస్తానన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకునేందుకు కృషి చేస్తానన్నారు. పాలేరు చెరువుతోపాటు, బౌద్ధ స్తూపం, తీర్థాల వంటి ప్రసిద్ధి క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మీ శీనన్న మాట ఇస్తున్నాడు తప్పేది లేదంటూ శపథం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య, ఆరెకట్ల గురవయ్య, ఎనికే జానకిరామయ్య, మైసా శంకర్, చెరువు స్వర్ణ ఎంపీటీసీ రేగూరి వాసవి. కట్టెకోల సుధాకర్, సర్పంచ్ బచ్చలకూరి జ్యోతి, బచ్చలకూరి మైసయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కొమ్మూరి నరేష్, బచ్చలకూరి నాగరాజు, జర్రిపోతుల అంజని, ఎడవల్లి నాగరాజు, నల్లని మల్లికార్జున రావు, ఎడవల్లి సైదులు, కడియాల నరేష్, ఎస్కే కాజామియా తదితరులు పాల్గొన్నారు.

# నేడు హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్

హుజూర్‌నగర్, అక్టోబర్ 30 (మనంన్యూస్): 2023అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజర్ కానున్నారు. ఆశీర్వాద సభ ఏర్పాట్లు జనసమికరణ, సభ విజయవంతం కావడానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం బీఆర్ఎస్ ముఖ్యనాయకులకు, కార్యకర్తలకు దిశనిర్ధేశం చేశారు. సీఎం కేసీఆర్ ప్రసంగించనున్న సభ, హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. 2019 ఉప ఎన్నికల్లో గెలిచి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని 4వేల కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. హుజూర్‌నగర్‌లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఓటమి భయంతోనే ఉత్తమ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆశీర్వాద సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, దొడ్డా నర్సింహరావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంగరి మంగమ్మవీరా రెడ్డి, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, పచ్చిపాల ఉపేందర్, అట్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వీధి పోరాటాలు వద్దు..

గువాహటి, అక్టోబర్ 30 : న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజలు దేశ న్యాయవ్యవస్థను నమ్ముకోవాలని ఉప రాష్ట్రపతి జగ్దీప్‌ధన్‌ఖడ్ సూచించారు. వీధి పోరాటాలకు దిగకుండా న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించాలని ఆయన అన్నారు. అస్సాం రాష్ట్రం గువాహటిలోని కాటన్ యూనివర్సిటీలో ఆయన మాట్లాడుతూ.. దేశ పాలనా యంత్రాంగాన్ని శానిటైజ్ చేసి, పవర్ బ్రోకర్లను లేకుండా చేశామని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ లేదా దర్యాప్తు సంస్థల నుంచి సమన్లు అందిన వెంటనే కొందరు వీధుల్లోకి వస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. 'మనకు పటిష్ఠమైన న్యాయవ్యవస్థ ఉంది. మనం దాన్ని ఎందుకు వినియోగించుకోకూడదు. మన కోర్టులు చాలా అద్భుతంగా పనిచేస్తున్నాయని' చెప్పారు. గతంలో చట్టం అందరికీ ఒకేలా వర్తించదు అనుకునే వారిని తాను చూశానని చెప్పారు. దళారీలు చెప్పినట్లే జరుగుతుందని, అవినీతి రాజ్యమేలుతోందని సాధారణ ప్రజలు అనుకునే వారన్నారు. ఆ రోజులు పోయాయని, ప్రస్తుతం పాలనా వ్యవస్థ నుంచి అవినీతి పూర్తిగా తొలగిపోయిందని ఉప రాష్ట్రపతి అన్నారు. ఒకానొక సమయంలో పాలనా వ్యవస్థలో మధ్యవర్తుల జోక్యంతో అవినీతి ఎక్కువగా ఉండేదని గుర్తు చేశారు. ఆ వ్యవస్థను పూర్తిగా శుద్ధి చేసి, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయడంతో ప్రజలు సమర్థవంతమైన పాలనా ఫలితాలు అందుకుంటున్నారని చెప్పారు. మారిన పాలనా పరిస్థితుల కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారని ఉప రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. యువత ముందుకొచ్చి అన్ని రంగాల్లో దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. 'భారత్' గొంతుక ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో వినిపిస్తోంది. ఇది కొందరికి నచ్చడం లేదు. అందుకే భారత్ వ్యతిరేక కథనాలను రూపొందిస్తున్నారు. వాటిని తొలగించాల్సిన కర్తవ్యం మనదే' అని ఉప రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

## గెలుపు మనదే

(మొదటిపేజీ తరువాయి)

విసిగిపోయారని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాషాయజెండా రెపరెపలు ఖాయమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వాపును చూసి బలుపు అనుకుంటోందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలంతా బీజేపీ పక్షానే ఉన్నారని, భారీ మెజార్టీతో గెలుపు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ప్రతి కార్యకర్తల ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవాలని కోరారు. పోలింగ్ బూతల వారీగా బాధ్యతలు తీసుకోవడంతోపాటు పోలింగ్ సమయం నాటికి ప్రతిఇంటికి పదిసార్లు వెళ్లిఓటర్లను అభ్యర్ధించాలని సూచించారు.

## కాంగ్రెస్‌తో దోస్తీ..

హైదరాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్): వచ్చే ఎన్నికల్లో పోటీకి తెలంగాణ జనసమితి (టిజేఎస్) దూరంగా ఉండనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. నాంపల్లిలోని టిజేఎస్ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్రావు ఠాక్రే తదితరులు కోదండరాంను కలిసి మద్దతు కోరారు. ఈ నేపథ్యంలో కోదండరామ్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున కోదండరామ్ మద్దతు కోరామన్నారు. కేసీఆర్ నుంచి తెలంగాణ విముక్తికి కలిసి పనిచేయాలని ఆయ నకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్-టీజేఎస్ సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక టీజేఎస్‌ను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఫోన్లు హ్యాక్ చేస్తున్నారని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌కు సహకరించకుండా తమ బంధువులు, మిత్రులను మంత్రి కేటీఆర్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కోదండరామ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలిపామన్నారు. నవతెలంగాణ నిర్మాణ ప్రాతిపదికన మద్దతు తెలిపామని చెప్పారు. ఇరుపార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెజస తరపున ఆరు అంశాలను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టామని చెప్పారు. నాణ్యమైన విద్య, వైద్యం, రైతుల భూముల రక్షణ, ప్రజాస్వామ్య పాలన, ఉద్య మకారుల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండాలని కోరామన్నారు.

## మేరీ మిట్టీ మేరా దేశ్ కార్యక్రమానికి కొమురవెల్లి యువకుడు




కొమురవెల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా 'ఆజాది కా అమృత్ మహోత్సవ్' ముగింపు వేడుకల సందర్భంగా దేశ వ్యాప్తంగా ఢిల్లీలో అక్టోబర్ 30, 31 న నిర్వహిస్తున్న 'మేరి మిట్టి మేరా దేశ్' కార్యక్రమానికి కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కటకం అమరేందర్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా నెహ్రూ యువవ కేంద్రం జిల్లా యువజన అధికారి మూల రంజిత్‌రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్ మాట్లాడుతూ కొమురవెల్లి ఎంపిడిఓ కొమురవెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన మట్టిని, జిల్లా ఎన్‌వైకె అధికారి రంజిత్‌రెడ్డి కార్యక్రమ అధికారి జి. కిరణ్‌కుమార్ చేతుల మీదుగా తీసుకొని ఢిల్లీకి వెళ్లారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి నా దేశం నా మట్టి అనే భావన, దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి దేశ చరిత్రను, సాధించిన ఘనతను, దేశం కోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతి ఒక్కరు స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నుండి మట్టిని సేకరించి కేంద్ర ప్రభుత్వం మట్టితో 'అమృత వాటిక' (మొక్కలు పెంచే వేదికను) ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇటువంటిగొప్పఅవకాశంరావడంచాలాసంతోషంగా ఉందన్నారు.

## పేదలు ఇండ్లు లేక కమ్యూనిటీ హాళ్లలో ఉంటున్నారు

- రసమయి ప్రజలను దోచుకుంటే నేను ప్రజా సేవకుడిని
- బిఎస్పీ అభ్యర్థి నిషాని రామచంద్రం



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ప్రజలను మోసం చేసి దోచుకుంటాడని, నేను ప్రజల సేవకుడిని అని బిఎస్పీ అభ్యర్థి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. సోమవారం వడ్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఆయన ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేక ప్రజలు కమ్యూనిటీ హాళ్లలోనే ఉంటున్నారన్నారు. బాలకిషన్ మాత్రం ఫామ్‌హౌజ్‌లలో ఉంటున్నారన్నారు. పక్కా ఇండు లేక తాటిపత్రిలు కప్పుకొని ఉంటుంటే మీకు సిగ్గు లేదా అని ప్రశ్నించారు. బాలకిషన్ పెట్టుబడిదారుల డబ్బులతో, అవినీతి డబ్బులతో పోటీ చేస్తే నేను ప్రజల డబ్బులతో పోటీ చేస్తున్నా అన్నారు. అందుకే ప్రజలు ఒక నోటు ఒక ఓటు ఇవ్వండని అన్నారు. ప్రతి ఇంటి నుండి ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్, బీజేపి అభ్యర్థులు పదవి దాహంతో మూడు పార్టీలు మారారన్నారు. 20 ఏండ్ల నుండి ఒక్క జెండా ఒకే ఎజెండాతోనే ఉన్నానన్నారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి ఏగొల్ల వెంకన్న గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నిషాని రాజమల్లు, మండల అధ్యక్షులు మాతంగి తిరుపతి, సెక్టార్ మిట్టపల్లి రామచంద్రం, బూత్ అధ్యక్షులు వేమన తదితరులు పాల్గొన్నారు.


## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): బెజ్జంకి మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బీజేపి కార్యకర్తలు మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మీరంతా పార్టీలో చేరడం శుభ పరిణామమన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని, రాష్ట్రంలో సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి అమానుషం

- బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి



బెజ్జంకి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం ఏచయడం అమానుషమని బెజ్జంకి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ ఘాతుకానికి ఒడిగట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఆపలేరన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన, చేయించిన నిందితులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పక పాటించాలి
- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్





సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుండి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్‌ల స్వీకరణకు ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్‌ల స్వీకరణ సమయంలో సమయ పాలన పాటించాలన్నారు. వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను తప్పకుండా ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెటు సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవిఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందించాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచ తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలన్నారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేస్తే ఐటి అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ నామినేషన్‌ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను 24 గంటల్లోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తు ప్రణాళికతో పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, రిట్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వ్యయ పరిశీలన బృందాలు పూర్తి అవగాహనతో ఉండాలి

- ఖర్చుల వివరాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ కార్యాలయంలో ఆయన వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వ్యయ పరిశీలన బృందాల పనితీరు, ఆయా పనులపై ఉన్న అవగాహన, నిర్వహిస్తున్న రిజిస్టర్లు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ఆమోదమైన, ఆమోదయోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకు, అకౌంటింగ్ టీమ్ పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన ఖర్చుకు సంబంధించిన ప్రూఫ్స్ ఫైల్ చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు తదితర ప్రచార ఖర్చులు నిర్ణయించిన ధరల ప్రకారం నమోదుచ ఏయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి స్థాయి అవగాహనతో, సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి తుమ్మ ప్రసాద్, గ్రీవెన్స్ సెల్ అధికారులు బలరాం, కవిత, సహాయ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బీజేపి ఇంచార్జ్‌గా ప్రభు చావ నియామకం



పటాన్‌చెరు, అక్టోబర్ 30, (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్‌గా కర్ణాటక శాసనసభ్యులు ప్రభుచావను నియమించారు. ఈ మేరకు సోమవారం బీజేపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కాషాయ జెండ ఎగురవేసేందుకు ప్రజల్లోకి బీజేపి పథకాలను తీసుకువెళ్లాల్సిన ప్రణాళికలపై చర్చించారు. నియోజకవర్గంలో నందీశ్వర్‌గౌడ్ బరిలో ఉండగా అభ్యర్థిని ఎలా గెలిపించాలనో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జె. రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, పటాన్‌చెరు ప్రబారి దిలీప్ నాయక్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవిందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్య సహదేవ్, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపాలిటీ మహిళా మోర్చ అధ్యక్షురాలు మాధురి ఆనంద్, కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చే వరకు ఓట్లు అడగవద్దు



కొండాపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): మా భూ సమస్య పరిష్కరించి పట్టాలిచ్చేంత వరకు మా గ్రామానికి ఓట్లు అడగడానికి ఎవరూ రావద్దని కొండాపూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ రైతులు అన్నారు. సోమవారం మాందాపూర్ రైతుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేసిన ప్రభుత్వం వెంటనే పట్టాలిచ్చిన తర్వాత ప్రచారానికి రావాలని గ్రామస్తులు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వే నెంబర్ 22లో గత ప్రభుత్వం 2005 లో మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి 20 గుంటలు, ఒక ఎకకరా చొప్పున ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అలాగే 2018లో కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ ప్రక్షాళన పేరుతో మా పట్టాపాస్ పుస్తకాలు నిలిపివేయడం జరిగిందని, గత రెండు మూడు సంవత్సరాలు ఎంఆర్ఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పుడున్నటువంటి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేరు. ఇకనైనా మా సమస్యపై స్పందించి మా అవసరం మీకు కావాలనుకుంటే మా గ్రామంలో ఉన్నటువంటి భూ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఏక కంఠముగా మేము ఏ నిర్ణయం తీసుకోవాలో మేమందరం ఆలోచిస్తున్నామన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు మా వద్దకు రావాలనుకున్నప్పుడు మా సమస్య పరిష్కరించే రీతిగా ప్రయత్నం చేయాలని ఏక కంఠంగా తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, రైతులు అమూర్తమ్మ, శాంతమ్మ, ఏసమ్మ, సుజాత, మరియమ్మ చంద్రయ్య, రామయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అంశాల పర్యవేక్షణకు సోషల్ మీడియా సెల్

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన జిల్లాకు చెందిన అంశాలను పర్యవేక్షించడానికి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ 24 గంటలు పని చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా సెల్ సిబ్బంది ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను నిత్యం నిశితంగా పరిశీలన చేస్తూ ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినా, ఫేక్ న్యూస్ ప్రచారం చేసినా, అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితరాలపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నిక ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను జిల్లా సోషల్ మీడియా సెల్ వాట్సప్ నెంబర్ 89774 85055 నెంబర్‌కు వివరాలు తెలపాలన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- బిఆర్ఎస్‌లో చేరిన శివాజీ యూత్ సభ్యులు
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్



మిరుదొడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని కూడవెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా శివాజీ యూత్ సభ్యులు బీజేపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి యువత బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతుందన్నారు. ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, పిఎసిఎస్ ఛైర్మన్ కైలాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సిపిఐ నేత



చేర్యాల, అక్టోబర్ 30, (మనం న్యూస్): చేర్యాల పట్టణ కేంద్రంలో అనాథ మహిళ రోడ్డుపై దొరికిన అరటి పండ్లను తి నుకుంటూ జీవనం గడుపుతున్న అనాథ మహిళకు మూడు పూటలా భోజనాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అ శోక్ భోజనాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. దీంతో పలువురు ఆయనను అభినందించారు.

## నామినేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉండాలి

- నోడల్ అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలి
- ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్




సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): నవంబర్ 3వ తేదీ నుండి శాసనసభ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు నామినేషన్‌ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఆయన అధికారులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అభ్యర్థులు నామినేషన్‌ల సమర్పణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమర్పించాల్సిన అఫిడవిట్‌లు, సమర్పించే సమయం వంటి వివరాలను తెలియజేయాలన్నారు. నామినేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, సువిధ ద్వారా అన్ని రకాల అనుమతులు పొందేందుకు అన్ని పార్టీల అభ్యర్థులకు అవగాహన కల్పించాలని, సి విజిల్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సమయంలో, పోలింగ్‌కు ముందు రోజు తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ రోజు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఓటరు స్లిప్పులు, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ నవంబర్ 20 లోగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల వాతావరణం కనిపించేలా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్.యం కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): జిల్లాలోని ప్రయాణీకులు వారి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు గాను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు డయల్ యువర్ ఆర్.యం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రీజియన్ పరిధిలని సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలోని ప్రయాణీకులు వారి సూచనలు, సలహాలను 85003 76267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు.

# అభ్యర్థుల గుండెల్లో గుటగుట



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ ప్రచారాలు
- ఉత్కంఠగా మారినా ఎన్నికలు
- నిలకడగా లేని కార్యకర్తలతో నిరుత్సాహం
- అయినా తానే గెలుస్తానంటూ మేకపోతు గాంభీర్యం

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, (మనం ప్రతినిధి): భూపాలపల్లి నియోజకవర్గంలో రాజకీయాలు కొత్తమలుపులుతిరుగుతున్నాయి. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో గుటగుట మొదలైంది. నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు స్థానికంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఓవైపు నిలకడలేని కార్యకర్తలతో ఎమ్మెల్యే అభ్యర్థులులోలోపల నిరుత్సాహ పడుతున్నప్పటికీ, పైకి మాత్రం తానే గెలుస్తానని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బరిలో నిలువగా, కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావు పోటీ పడుతున్నారు. కాగా పోటీలో అనేకమంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానంగా భూపాలపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉత్కంఠ పోటీ నెలకొంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వం నుండి మంజూరు చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రధాన అస్త్రంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గంలో రెం డుసార్లు ఓటమి పాలైనప్పటికీ మూడోసారి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని రాబోయే రోజుల్లో సంపూర్ణ అభివృద్ధి చేస్తానని చెబుతూనే కాంగ్రెస్ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**– ఓటు అభివద్ధికా.. సెంటుమెంటుకా..**

భూపాలపల్లి నియోజకవర్గంలో పోటాపోటీగా కొనసాగుతున్న ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో చివరికి ఈ ప్రాంత ప్రజలు అభివద్ధి వైపు మొగ్గు చూపుతారా, లేక సెంటిమెంటు వైపు మొగ్గుచూపి ఓట్లు వేస్తారా అనేది ఈ ప్రాంతంలో ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను ఆకర్షించేలా మేనిఫెస్టోలను ప్రవేశపె ట్టినప్పటికీ, స్థానికంగా అభ్యర్థుల బలాబలాలను కూడా పరిగణలోకి తీసుకొని ఈ ప్రాంత ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భూపాలపల్లిలో ఇప్పటికే రెండుసార్లు గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది, తన వంతు కర్తవ్యంగా ఈ ప్రాంతంలో అభివద్ధి చేసినప్పటికీ, రెండు పర్యాయాలు అతి తక్కువ ఓట్లతో ఓటమిపాలై పు ట్టడు దుఃఖంలో ఉండి కూడా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ కలియ తిరుగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు ఈసారి అవకాశం ఇవ్వాలని కొం తమంది అభిమానులు స్వచ్ఛందంగా ఆయనకు సపోర్టుగా నిలుస్తున్నా రు. దీంతో నియోజకవర్గంలో అభివద్ధికి పట్టం కడతారా, లేక సెంటిమెంటుకు పట్టం కడతారా అనేది నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.






**– నిలకడ లేని కార్యకర్తలతో అభ్యర్థుల నిరుత్సాహం..**

భూపాలపల్లి నియోజకవర్గంలో నిలకడలేని కార్యకర్తలు పార్టీ కండువాలు మారుస్తుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఎంతో నమ్మకంతో పార్టీ నుండి బీఫామ్ తెచ్చుకొని రంగంలోకి దిగి, మంచి ఊపు మీద ప్రచారాలు నిర్వహిస్తున్న అభ్యర్థులకు కార్యకర్తల అలకలు ఇబ్బందికరంగా మారాయి. మంచి ఊపుతో ఎన్నికల ప్రచారాలకు వెళ్తూ బలోపేతంగా ఉన్న పరిస్థితులలో పార్టీలోని చోటామోటా నాయకులు పార్టీని వీడి కండువాలు మారుస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. సాధ్యమైనంతవరకు అలక బూనిన నాయకులు, కార్యకర్తలను బుజ్జగిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది సొంత పార్టీలో ఇమడలేక ఎదుటి పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో అభ్యర్థుల గుండెల్లో మరింత టెన్షన్ మొదలైంది. ఓవైపు సమయానుకులం లేకున్నా, తీరిక లేకుండా గ్రామాలలో ప్రచారాలు నిర్వహిస్తున్న సమయంలో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు పార్టీలు మారడం అభ్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పార్టీ బలహీన పడుతుందన్న ఆందోళన లోలోన కనిపిస్తున్నప్పటికీ, పైకి మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ అభ్యర్థులు ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితులలో భూపాలపల్లి గడ్డపై ఏ పార్టీ జెండా ఎగురుతుందోననే ఉత్కంఠ ఈ ప్రాంతంలో నెలకొంది.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు



వాజేడు, అక్టోబర్ 30, (మనం న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోగల చెరుకూరు గ్రామ శివారులో160 వ జాతీయ రహదారిపై సోమవారం స్థానిక ఎస్సై చల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తతంగా వాహన తనిఖీ చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో అక్రమ డబ్బు, మద్యం, గుడుంబా మొదలగు వాటిపై ప్రత్యేక దష్టితో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్, చూసి ప్రయాణికుల చిరునామా వెళుతున్న ప్రదేశంపై సమాచారాన్ని సేకరించారు. ఎలక్షన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్టులో భాగంగా మండలంలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా అన్ని గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తూ భద్రత కట్టుదిట్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ బృంద సభ్యులతో సమన్వయ సమావేశం

- ఉపాధి పనులపై క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించనున్న తనిఖీ బృందాలు



పర్వతగిరి, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఉపాధి పనులపై పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు రికార్డులను సకాలంలో అప్పగించి, సామాజిక తనిఖీ పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ బందాలకి సహకరించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ కోరారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి, సామాజిక తనిఖీ బంద సభ్యులకు సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. నేటి నుండి సామాజిక తనిఖీ బందాలు గ్రామాలలో సెప్టెంబర్ 1, 2021 నుండి మార్చి 31, 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీకి రానున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఎపిఓ సుశీల్ కుమార్, ఎస్ఆర్పి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బంద సభ్యులు పాల్గొన్నారు.

## దయన్న గెలుపునకు కదిలిన పల్లె ప్రజలు



పాలకుర్తి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలోని తిరుమలగిరి, కోతులభాద గ్రామాల పల్లె ప్రజలు మంత్రి దయాకర్ రావు గెలుపుకోసం సోమవారం కదలరని, చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు తెలిపారు. మండల భారత రాష్ట్ర సమితి మండల ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ఇంటింటి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం గ్రామ బూత్ లెవెల్ సమన్వయ కమిటీలు కోతులబాధ గ్రామంలో గ్రామ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, యువజన నాయకులు, మహిళల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపైనే విద్యుత్ చౌర్యం...!!

- పెట్రోల్ బంక్ నుండి అక్రమ విద్యుత్ కనెక్షన్..!!
- చోద్యం చూస్తున్న ట్రాన్స్ కో సిబ్బంది...!!
- నిబంధనలకు పాతరేసిన జిసిసి సిబ్బంది..!!
- రేసింగ్ కాంట్రాక్టర్ కనుసన్నల్లోనే కంప్యూటర్ కేంద్రం..!!
- ఇసుక చలానాల కోసం కాంట్రాక్టర్ నిర్వాకం..!!



వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 29, (మనం న్యూస్): అక్రమార్కుల ఆగడాలకు అంతే లేకుండా పోతోంది. మండల పరిధిలోని వీరభద్రవరం ఇసుక సొసైటీలో రేసింగ్ కాంట్రాక్టర్ దక్కించుకున్న ఓ వ్యక్తి తన పలుకుబడితో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నాడనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తు, గ్రామ సమీపంలోని జిసిసి బంకులోని కొందరు సిబ్బంది అధికారులతో కుమ్మక్కై ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పక్కనే యదేచ్ఛగా విద్యుత్ చోరికి పాల్పడుతున్నారని వీరభద్రవరం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంకటాపురం చర్ల ఆర్ అండ్ బి రహదారి పక్కనే జి గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న పెట్రోల్ బంక్ నుండి నిబంధనలకు విరుద్ధంగా బంకు సమీపంలోని ఓ ఇంటికి అక్రమంగా విద్యుత్ వైర్లు లాగి కరెంటును వినియోగిం చుకుంటున్నారు. ఇసుక సొసైటీకి సంబంధించిన వ్యక్తులే ఇసుకను తరలించేందుకు ఇసుక లారీలు యజమానులు తీసుకోవలసిన చలాన్లు, ఆన్లైన్లో ఇక్కడి నుండి బుక్ చేసే విధంగా పెట్రోల్ బంకు సమీపంలో తాత్కాలిక నిర్మాణాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే పెట్రోల్ బంక్ నుండి సుమారు 500 మీటర్ల దూరం సర్వీస్ వైర్‌ను లాగి విద్యుత్ కనెక్షన్ తీసుకొని అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ట్రాన్స్కో సిబ్బంది కనీసం ఆ వైపు చూసిన దాఖలాలే లేవని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక విద్యుత్ కనెక్షన్ నుండి ఇతరులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం నేరమైనప్పటికీ అవన్నీ ఇక్కడ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన జిసిసి పెట్రోల్ బంక్ ఇక్కడ నిర్వహిస్తుండగా, దానిని యజమాష్ చేస్తున్నావు అధికారి సదరు ఆ ప్రాంతంలోని రేసింగ్ కాంట్రాక్టర్కు ముందస్తు ఒప్పందం చేసుకొని సగం విద్యుత్ బిల్లు చెల్లించే విధంగా మాట్లాడుకున్నారని వీరభద్రవరం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నిబంధన ప్రకారం ఇటువంటి చర్యలకు పాల్పడకూడదని తెలిసినా, తమకేమీ కాదని, ఎవరు ఏం చేస్తారులే అనే అహంకారంతో కొందరు అధికారులు వ్యవహరిస్తుండడంతో విద్యుత్ చౌర్యం వ్యవహారం వివాదాస్పదమవుతోంది. అక్రమంగా ప్రైవేట్ వ్యక్తులకు పెట్రోల్ బంక్ నుండి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన వ్యవహారంపై అధికారులు విచారణ జరపాలని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకో వాలని, విద్యుత్ సౌరానికి పాల్పడిన సదరు దుకాణం యజమానిపై సైతం కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## ఆరు గ్యారెంటీలను ఇస్తుంది.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): స్టేషన్ ఘన్పూర్ మండల పరిధిలోని రాఘవపూర్, మీదికొండ గ్రామాలలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం, పేదలకు ఇండ్లు, విద్యార్థులకు సరైన పాఠశాల, ప్రభుత్వా దవఖానా లేదని, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించాలని, రాఘవపూర్ ప్రధాన రహదారి ప్రక్కన సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని, 392 సర్వేలో ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడే నివసిస్తున్న ప్రజలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శించారు. ఈ సమస్యలకు పరిష్కారం ఒక్కటే నని, స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచినా రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజల్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కినదని అయితే ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని తప్పకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, కోరుకొప్పుల మహేందర్, శ్రీనివాస్, నాగయ్య, నరేందర్ రెడ్డి, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**మీదికొండ మాజీ సర్పంచ్ శ్రీరాములు కాంగ్రెస్ పార్టీలో చేరిక .....**

స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలోని మీదికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు ఏఐసిసి పర్యవేక్షకురాలు చారులత, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగినది. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, మీదికొండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో సంక్షేమాభివృద్ధి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్

రఘునాథపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఆరు గ్యారెంటీ పథకాలతో అభివద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అన్నారు. గడప గడపకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను మండలంలోని నిడిగొండ గ్రామంలో పర్యటించి గతంలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలను వివరిస్తూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని ఏ గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పో లేదని ఈ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, జోగారెడ్డి, లింగాజీ, మినుముల యాదవ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



హసన్‌పర్తి, అక్టోబర్ 30, (మనం న్యూస్): హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి, జయగిరి, మడిపల్లి, గ్రామాలలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఐకెపి ఎపిఎం ప్రభాకర్ తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా డిపిఎం ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపిఎం ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివో ఏలు, సీసీలు పనిచేసి అప్రమత్తంగా ఉండి రైతుల యొక్క వడ్ల కొనుగోలు సందర్భంగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు తగు సూచనలు చేశారు. వడ్లను ఆరబెట్టి తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో పెంబర్తి వీవోఏ రజిత కమిటీ సభ్యులు తాళ్లపల్లి లావణ్య, పానుగంటి, రజిత, భారతి, జయగిరి వివో ఏ మమత కమిటీ సభ్యులు లావణ్య, కొల నవ్య, కమిటీసభ్యులు మడిపల్లి వివోఏ శ్రీదేవి కమిటీ సభ్యులు, రేణుక, కేత, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



మొగుళ్లపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలోని పెద్దకొమ్మటిపల్లి గ్రామానికి చెందిన గౌడ చేరాలు ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందగా తన సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న జెడ్‌పిటిసి జోరుక సదయ్య చేరాలు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి చేరాలు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, బిఆర్ఎస్ నాయకులుజక్కుల రమేష్ యాదవ్, గండు ఓదెలు, మెరుగు బిక్షపతి, మెరుగు సదయ్య, మంద పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన మహిళ గ్రామ కమిటీ ఎన్నిక



కాటారం, అక్టోబర్ 30, (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళా ప్రధాన కార్యదర్శి, మండల మహిళ అధ్యక్షురాలు రత్నా సౌజన్య రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మండలం గంగారం గ్రామంలో సోమవారం నూతన బిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నీలాల రమ్య, ఉపాధ్యక్షురాలు మారపాక ప్రమీల, నీలాల సారక్క, ప్రధాన కార్యదర్శి ,రాజ పొచక్క, కార్యదర్శి నీలాల లక్ష్మి, కోశాధికారి, మంతెన రమ,కార్యవర్గ సభ్యులుగా మంతెన ముత్తక్క, మారపాక విజయ, మంతెన సుమలత, మంతెన వనజ, మారపాక దివ్య, మంతెన రాజక్క, చిట్యాల రాజక్క, మంతెన మల్లక్క, చిట్యాల లక్ష్మి, మంతెన లింగమ్మ, మొలుగురి కొండక్క, నీలాల మమత లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మండల సీనియర్ నాయకురాలు బొల్లం రజిని, గ్రామశాఖ అద్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు, చిట్యాల సమ్మయ్య, చీర్ల మల్లారెడ్డి, బండం రాజిరెడ్డి, బాపు రెడ్డి, చిట్యాల కుమార్, చిపెల్లి చిన్ని, మారుపక సుదర్శన్, మారుపాక బాపు, మంతెన రాజేందర్, నీలాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి మాజీ జెడ్పీటిసి కిష్టయ్య

- పార్టీలోకి ఆహ్వానించిన కడియం



లింగాల ఘనపురం, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలోని గుమ్మడవెళ్ళి గ్రామానికి చేందిన టీడీపీ మాజీ జెడ్పీటిసి గోసంగి కిష్టయ్య తోపాటు ఇతర పార్టీకు చెందిన నాయకులు, కార్యకర్తలు మొత్తం నాలుబై మంది గ్రామ సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు దండిగా సత్యనారాయణ, దండిగా మహేష్, కూకట్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి బతుకులు



తాండూరు అక్టోబర్ 30, (మనం న్యూస్): కాంగ్రెస్ కు ఓటు వేస్తే చీకటి బతుకులు. ప్రజలను మభ్యపెట్టెందుకే కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని పథకాలు. కాంగ్రెస్ పార్టీవి స్కాములు.బిఆర్ఎస్ వి స్కీములు. తెలంగాణ ప్రజల మేలుకోరే ఏకైక పార్టీ బిఆర్ఎస్ – ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమూర్తి జెడ్పీటీసీ ప్రమోదిని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులు కమ్ముకుంటాయని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమర్తి జెడ్పీటీసీ ప్రమోదిని విమర్శించారు. సోమవారం బషీరాబాద్ మండలం కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభం శుభం ఎరుగని గ్రామీణ ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కాని పథకాలపై మభ్యపెడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో స్కాములే తప్ప అబివృద్ధి శూన్యం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చోరవతోనే బషీరాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అధికంగా అభివృద్ధి చేసి చూపించామని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మీ. బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణా అజయ్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు నార్సి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనురాధ, సర్పంచ్ ప్రియాంక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాల్లో కెసిఆర్ భరోసా

- గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



బంట్వారం అక్టోబర్ 30, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలో నాగవరంలో గడప గడపకు ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ చెప్పి నటివంటి మేని ఫెస్టోని వివరాలుగా చెప్పిన బిఆర్ఎస్ నాయకులు సోమవారం రోజున చెప్పిన హామీల గురించి గ్రామ ప్రజలకో చేపట జరిగింది ఇ సరే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వస్తుంది మన వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ భారీ మెజార్టీ తో గెలపించి అసంబ్లీ కి పంపిస్తాం అని చె చేపదాం జరగింది గ్రామంలో అభివృద్ధి పనులు చెబుతూ వచ్చిన వంటి పథకలా ద్వార సంతోషం గా ఉంది అని చెప్పడం జరగింది మల్లొకసారి అవకాశం ఇయ్యండని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వస్తే కెసిఆర్ చెప్పిన విధముగా మరో సరే చెప్పిన హామీలను నేరవేరుస్తారు అని నాగవరం గ్రామ ప్రజలకో పార్టీ నాయకులలో వివరంగా చేపడం జరగింది ఈ కార్యక్రమంలో, చెంద్రశేఖర్ రెడ్డి. అశోక్. ప్రవీణ్ మొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన తాండూర్ ఉద్యమకారుడు జిలాని

- స్వాగతించిన కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి



తాండూర్ టౌన్ అక్టోబర్ 30, (మనం న్యూస్): తాండూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ విద్యార్థి విభాగం, నాయకుడు మరియు న్యాయవాది జిలాని తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడుగా పార్టీ పటిష్టతకు ఎంతో కష్టపడ్డానని కానీ పార్టీలో సరైన గుర్తింపు రావడం లేదని అందుకే నాలాంటి ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని టీఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరామని ఆయన పేర్కొన్నారు. తదనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విషయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తప్పకుండా పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, ఉద్యమకారులుగా తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియా గాంధీ ఆశయం నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసినటువంటి ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో250 గజాల ఇంటి స్థలాన్ని ఉద్యమకారులకు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, మరియు డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ప్రచారంలో పాల్గొన్న

- తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ అక్టోబర్ 30, (మనం న్యూస్): బషీరాబాద్ మండల కేంద్రములో సోమవారం రోజు తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యాని మనోహర్ రెడ్డి హోటల్ కిరణ్ దుకాణంల యజమానులతోకలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరడమైనది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీ స్కీములు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలపడం జరిగింది కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు చాలా నష్టం చేసిందని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రోహిత్ మహారాజ్, అశోక్, శ్రీకాంత్, రాము, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతాం

- మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్ అక్టోబర్ 30, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు కాపలా కుక్కలాగా ఉంటానన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. ఆదివారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం తల్లి సోనియా గాంధీ దగ్గరికి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు కుటుంబ సభ్యులు వచ్చి కాళ్ల వేల మీద పడ్డారని అలాంటి తల్లిని విమర్శించడం సమంజసం కాదని మధుయాష్కి గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 15వేల కోట్ల రూపాయల ఆదాయంతో ఉన్న ఈ రాష్ట్రం నేడు చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఏర్పడిందని గౌడ్ ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబం కోట్లాది రూపాయలు స్వాహా చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబం స్వాహా చేసిన కోట్లాది రూపాయలను కక్కిస్తామని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత 850 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన కేంద్ర ప్రభుత్వం కవితపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసినటువంటి నాయకులను పక్కనపెట్టి తెలంగాణ కోసం వ్యతిరేకంగా పని చేసిన నాయకులను అక్కున చేర్చుకొని చంద్రశేఖర రావు వారికి పదవులు అప్పగించాడని మధుయాస్ కి గౌడ్ అన్నారు. విజన్ 20–20 పేరుతో తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసి ఐటీ రంగంలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి చంద్రబాబు నాయుడు నేడు కటకటాల పాలైనాడని ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలు స్వాహా చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు కల్వకుంట్ల తారక రామారావు మంత్రి పదవులు అనుభవిస్తూ జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నారని మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి తారక రామారావు తో దుదొంగలు కుమ్మక్కై ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పార్కులను చెరువులను ప్రభుత్వ స్థలాలను అడ్డదారిలో కబ్జా చేశారని వీరు ఇరువురు కబ్జా చేసిన స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వాధీనం చేసుకుంటామని గౌడ్ హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై తిరిగిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి నేడు వేలాది కోట్ల రూపాయల ఆస్తి ఎక్కడికెళ్ళి వచ్చిందని గౌడ్ ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు చెందాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ 19 లక్షల రూపాయలను స్వాహా చేసి తన కుటుంబ సభ్యులకు ఇప్పించిన ఘనత దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది తప్ప తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ నాయకులు కోట్లపాలైనరని మధుయాష్కి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి తన అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం అధికార పార్టీలోకి వెళ్లినాడని ఈయనకు ప్రజలపై ప్రేమ ఎంత ఉందో తెలుసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా చెరువులు కుంటలు కబ్జాలయినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ మామ, యోగేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి బి రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, పలు యువజన, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తాండూరుకు వస్తా.. ప్రచారం చేస్తా..!

- తాండూర్ నియోజకవర్గం రూపు రేఖ మార్చిన వ్యక్తివి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మద్దతు



తాండూరు అక్టోబర్ 30, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా తాండూరు రాజకీయాలలో అనూహ్య పరిణామం. తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బిసి సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య వెల్లడించారు. తాండూరులో బిసిల మద్దతు పైలెట్ రోహిత్ రెడ్డికి ఉంటుందని ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్యతో తాండూరు బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గంకు చేసిన కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత ఎన్నికలలో మద్దతు అందించాలని ఆర్.క్రిష్ణయ్యను రోహిత్ రెడ్డి కోరారు. వెంటనే స్పందించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్య తాండూరులో బిసిల మద్దతు రోహిత్ రెడ్డికి ఉంటుందని ప్రకటించారు. మంచి చేసిండు. మళ్లీ గెలుస్తావు అంటూ రోహిత్ రెడ్డిని దీవించారు. తాండూరులో బిసిలతో సభ పెట్టండి..ప్రచారంకు వస్తానని కూడా ఆర్.క్రిష్ణయ్య సూచించారు. తాండూరులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి మద్దతుగా ఉండి గెలిపించుకోవాలని తాండూరు ప్రాంతానికి చెందిన బిసి సంక్షేమ సంఘం నాయకులకు చెబుతా అని అన్నారు. తాండూరులో బిసి సమీకృత భవన్ నిర్మాణంకు 2 ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు రూ.2 కోట్లు కేటాయించిన విషయం తన దృష్టికి వచ్చిందని ఆర్.క్రిష్ణయ్య పేర్కొన్నారు. తాండూరు నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో బిసి ఓటర్లు ఉన్నారు. తాజా పరిణామాలతో బిసిల ఓటు బ్యాంకు బిఆర్ఎస్ కు కలిసి వచ్చే అవకాశం ఉంది. తాండూరులో తన అభ్యర్థిత్వంకు మద్దతు ప్రకటించిన తాండూరులో ఎన్నికల ప్రచారంకు వస్తానని ప్రకటించిన బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్యకు తాండూరు బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆనంద్‌ని మరోసారి గెలిపించండి

- ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబితా ఆనంద్



కోటపల్లి అక్టోబర్ 30, (మనం న్యూస్): వికారాబాద్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆనంద్‌కు మరోసారి అవకాశం ఇస్తే వికారాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తాడని ఆయన సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన నిక్సాన నాయకుడు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అని మరోసారి ఆయనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి పరుస్తాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అంతేకాకుండా వేగంగా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత 60 సంవత్సరాల కాలం పాటు పరిపాలించిన కాంగ్రెస్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఇప్పుడు లేనిపోని కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలకు వస్తున్నారని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్‌ని మరోసారి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలన ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సబితా ఆనంతో పాటు స్థానిక సర్పంచ్ సావిత్రి దశరథ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్, నాయకులు కార్యకర్తలుఇంటింటిప్రచారంలో భాగంగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి బతుకులు

- ప్రజలను మభ్యపెట్టెందుకే కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని పథకాలు
- కాంగ్రెస్ పార్టీవి స్కాములు.... బిఆర్ఎస్ వి స్కీములు
- తెలంగాణ ప్రజల మేలుకోరే ఏకైక పార్టీ బిఆర్ఎస్
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమూర్తి జెడ్పీటీసీ ప్రమోదిని



బషీరాబాద్, అక్టోబర్ 30, (మనం న్యూస్) :కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులు కమ్ముకుంటాయని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృమర్తి జెడ్పీటీసీ ప్రమోదిని విమర్శించారు. సోమవారం బషీరాబాద్



మండలం కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభం శుభం ఎరుగని గ్రామీణ ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలు కాని పథకాలపై మభ్యపెడుతూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో స్కాములే తప్ప అబివృద్ధి శూన్యం అన్నారు. బిఆర్ఎస్ పార్టీఅన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తు చేశారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చోరవతోనే బషీరాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని తెలిపారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే అధికంగా అభివృద్ధి చేసి చూపించామని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మీ.. బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణా అజయ్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు నార్సి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనురాధ, సర్పంచ్ ప్రియాంక, మాణిక్ రెడ్డి, హరుసుదన్ రెడ్డి మాజీ సర్పంచ్ జయమ్మ, రజాక్ నరసింహులు, నాయకులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## హస్తం గూటికి టీడీపీ సీనియర్ నాయకులు

- సుభాష్ యాదవ్ రేవంత్ రెడ్డి సమక్షంలో గాంధీ భవన్ లో చేరిక
- స్వాగతం పలికిన మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్
- గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి



మర్పల్లి అక్టోబర్ 30, (మనం న్యూస్): మర్పల్లి మండలంలో జోరందుకున్న కాంగ్రెస్ దాదాపు పది రోజుల నుండి సీనియర్ నాయకులు కాంగ్రెస్ దారి పట్టిన విషయం తెలిసిందే గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి సమక్షంలో అయిదు వేల మందితో బీ అర్ యాస్ ను వీడి కాంగ్రెస్ లో భారీగా చేరికలు జరిగాయి.నేడు టీడీపీ సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్ కూడా హస్తం గూటికి చేరుకున్నారు భారీగా చేరికలు జరుగుతున్న నేపథ్యంలో మెతుకు ఆనంద్ కు గట్టి దెబ్బే పడబోతోంది అని చెప్పవచ్చు, టీడీపీ సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్‌ను మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి ఆహ్వానించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం 30 రోజులు కష్టపడితే పలితం మనదే ఆయన అన్నారు పార్టీ బలోపితం కోసం గట్టిగా పని చేస్తామని కాంగ్రెస్‌ను అధికారం రావడం కోసం మరింత కష్టపడతమని ధీమా వ్యక్తంచేశారు

## స్వతంత్ర అభ్యర్థిగా నిరుద్యోగ యువకుడు విజేందర్

- నేను లోకల్, పీపుల్ డిగ్రీ కాలేజీలో చదువుకున్నాను



తాండూర్ అక్టోబర్ 30, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడాం పోలీసులతో దెబ్బలు తిన్నాం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో నిరుద్యోగుల సమస్య తీరుతుందని ఆశించాం ఇవన్నీ కూడా కలగానే నిలిచిపోయని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నఎం విజేందర్ అనే ఓ నిరుద్యోగి చెప్తున్న మాటలు ఇవి.. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ నేను లోకల్ అంటూ అలాగే వికారాబాద్ జిల్లా తాండూర్ పీపుల్స్ కాలేజీలో చదువుకున్న వ్యక్తిని చెప్తూ తెలంగాణ రాష్ట్రం సాధించినప్పటికీ పదేళ్ల పాలించిన పాలకులు నిరుద్యోగ సమస్య తీర్చకపోవడం నిరుద్యోగులకు కనీసం ఉపాధి కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అంటూ విమర్శించారు.

సాధించుకున్న తెలంగాణ దొరల పాలైందని భావిస్తున్నాను అందుకే ఈ నాయకులను తిరస్కరిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరిస్తారని ఆశీస్సులు అందిస్తారని మీ అమూల్యమైన ఓటును వేసి బలపరుస్తారని కోరారు. నాకు మీ అందరూ కూడ మద్దతు తెలుపుతారని ఆశిస్తూ తాండూరు అసెంబ్లీ స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్న నాకు మీ అందరి మద్దతు ఇస్తారని నిరుద్యోగులు యువకులు ప్రతి ఒక్కరినీ మన స్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. హంగుటార్పాటలు ఏమీ లేకుండా మీ ముందుకు వస్తాను అని చెప్పారు.

# ఊగిసలాటలో.... కౌన్సిలర్లు....?

- దావత్‌లతో తరుచుగా పలువురు భేటీలు
- పార్టీ ఫిరాయింపుపై విస్తృతంగా చర్చలు
- అధికార పార్టీకి హ్యాండిచ్చే యోచనలో తర్జన భర్జనలు
- కలిసి వస్తే ఏదో ఒక పార్టీలో చేరేందుకు కసరత్తులు
- రింగు తిప్పుతున్న మాజీ ఉద్యమ కారుడు





సూర్యాపేట, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): అసెంబ్లి సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ రాజకీయ ముఖ చిత్రం రోజురోజుకు మారుతుంది ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో మరునాడు, ఏపార్టీ కండువ కప్పుతారో తెలియని పరిస్థితి నెలకొంది దీనిలో భాగంగానే సూర్యాపేట నియోజకవర్గంలోని రాజకీయాలు రసవత్తరంగా మారాయి బిసి నినాదం, ఆరు గ్యారెంటీలు కేంద్ర నిధులతో అభివృద్ధి సంక్షేమం అంటు ప్రతిపక్ష నాయకులు ప్రజల ముందుకు వెళ్లెందుకు సిద్ధపడుతున్నారు అధికార బిఆర్ఎస్ పార్టీ మాత్రం తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నూతన మ్యానిఫేస్టోతో మారోమారు జనంలోకి బయలుదేరారు అయితే పేట జిల్లాకేంద్ర మున్సిపాలిటీలో అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్‌లు తాము కొనసాగుతున్న పార్టీని వీడి ఇతర పార్టీలోకి చేరేందుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది ఇతర పార్టీలో చేరితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల నుండి అంతోఇంతో ముడుపులు అందే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఒక్క అడుగు ముందుకు వేసిన కొందరు గులాబి కౌన్సిలర్‌లు ఆ గూటిని వీడేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుంది దీనిలో భాగంగా సాయంకాల వేళ దావతులతో తరచుగా గుట్టు చప్పుడుకాకుండా బేటిలవుతున్నట్లు సమాచారం ఇతర పార్టీల నాయకులు ఏలాగైన తమ పార్టీలో చేరిపించేందుకు రెడ్ కార్పెట్‌ను పరుస్తున్నట్లు బొగట్టా ఏదో ఒక ఆశ చూపి తమకే మద్దతు పలికే విధంగా కొందరు కౌన్సిలర్‌లను తమ పార్టీల వైపు తిప్పుకునేందుకు వ్యూహరచనలు చేస్తున్నట్లు వినికిడి ఇప్పటికే అధికార బిఆర్ఎస్ పార్టీ, మంత్రి జగదీష్‌రెడ్డిపై అసంతృప్తితో ఉన్న కొంతమంది అసమ్మతి నేతలను మచ్చిక చేసుకునేందుకు రహస్య ప్రదేశాలలో సమావేశాలను ఏర్పాటు చేసి పార్టీ పిరాయింపుపై విస్తృతంగా చర్చిస్తున్నారు కలిసి వస్తే అధికార బిఆర్ఎస్ పార్టీని వీడి ఏదోఒక పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది వీరితో పాటు హస్తం పార్టీలో కొనసాగి అభివృద్ధిపేర గులాబి పార్టీ కండువ కప్పుకున్న మరికొందరు వార్డు ప్రజా ప్రతినిధులు తిరిగి సొంతగూటికి చేరేందుకు మంతనాలు చేస్తున్నారు రేపోమాపో కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు కానున్న నేపథ్యంలో జంపింగ్ యోచనలో ఉన్నట్లు వినికిడి

### రింగు తిప్పుతున్న మాజీ ఉద్యమకారుడు

బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకాలం నుండి పని చేసి పార్టీని వీడిన మాజీ ఉద్యమకారుడు ఒకరు అసంతృప్త కౌన్సిలర్లతో పాటు, కలిసి వచ్చే ఇతర కార్యకర్తలను ఒక జట్టుగా చేసి వారితో రహస్య మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికే పలువురు కౌన్సిలర్‌లతో చర్చలు జరపుతు తనకున్న ఉద్యమ కాలం నాటి పరిచయాలతో, మరికొంతమందినాయకులతోసంప్రదింపులుచేస్తురింగుతిప్పుతున్నట్లుతెలుస్తుంది.

## బహుజనులు చైతన్యవంతులు కావాలి

- వట్టె జానయ్య



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): అగ్ర వర్ణాల చేతిలో రాజ్యాధికారం ఉండటంతో బహుజనులు వారి చేతిలో బానిసలు బ్రతుకుతున్నారని, ఇకముందైన బడుగుబలహీన వర్గాలు చైతన్య వంతులుకావాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జమ్మిగడ్డ మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, బిజెపి మైనార్టీ నాయకుడు మీర్ అక్బర్ ఆయా పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు వట్టె జానయ్య ఆధ్వర్యంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూటికి 95 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజ్యాధికారం రాకుండా చేసి, కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. బహుజన వర్గాలకు సముచిత న్యాయం దక్కని అగ్రవర్ణాల పార్టీ అధికారంలోకి రాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

## జరిగిన అభివృద్ధిని గుర్తించాలి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతిమణి సునీత జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 16వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 3వేల అందించేందుకు సిఎం కేసిఆర్ మ్యానిఫెస్టోను రూపోందించారని, ప్రతి వార్డు, గ్రామాలలో మహిళ సంఘాలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. మూసి మురుగు నీటి నుండి పట్టణ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత మంత్రిదేనని అన్నారు. ఇవే కాకుండా అర్హులందరికి పించన్లు, రైతుబీమా, భూమిలేనివారికి కేసిఆర్ బీమా వర్తింపజేస్తామని హామి ఇచ్చారు.

## కాంగ్రెస్ నాయకుడు నామా ప్రవీణ్ గుండెపోటుతో మృతి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణ భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నామా ప్రవీణ్ సోమవారం గుండె పోటుతో హైదారాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ ముఖ్య అనుచరుడు ప్రవీణ్ మృత దేహం వద్ద బోరున విలపించారు. నిన్నటి వరకు తమతో తిరిగిన ఆప్తుడు ఒక్కసారిగా విగత జీవిగా కనిపించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల బావోద్యేనికి గురై కంటతడి పెట్టారు. అయితే ఇటివల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యేల అభ్యర్థుల రెండవ జాబితాలో తన అభిమాన నాయకుడు రమేష్‌రెడ్డి పేరు ప్రకటించకపోవడంతో కొంత మనోవేదనకుగురై గుండెపోటుతో మృతి చెందారని, ఆ పార్టీ నాయకులు కొంతమంది చెవులు కొరుక్కుంటున్నారు.

## పార్టీ గుర్తులను కేటాయింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలి



సూర్యాపేట, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): ఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర్య అభ్యర్థులకు గుర్తింపులేని పార్టీల అభ్యర్థులకు గుర్తులను కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సూచించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులతో విడియోకాన్ఫిరెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే, అధనపు కలెక్టర్‌లు ప్రియాంక, వెంకట్‌రెడ్డిలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, 10న నామినేషన్ల స్వీకరణ ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్న్ అధికారి కార్యాలయంలో సమయపాలన పాటించాలని, ఒకేరకమైన గడియారం ఉండాలని, వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలు ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితాను ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థికి అందజేయాలని, తాజాగా అందుబాటులో ఉన్న ఫ్రీ గుర్తులను మాత్రమే అభ్యర్థులకు కేటాయించాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూనిట్లు పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వరావు, డీఎస్పీ నాగభూషణం, జడ్పీ సిఈఓ సురేష్, డిటిడిఓ శంకర్, ఎక్సైజ్ అధికారిని అనిత నోడల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి

- బీఆర్ఎస్ వాళ్లు వస్తున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పెన్‌పహాడ్, అక్టోబర్ 30, (మనం న్యూస్): సంక్షేమ పథకాలతో రాష్ట ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వామని బీజేపీ రాష్ట ఉపాధ్యక్షుడు బీజేపీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మదాపురం, ధర్మపురం, రంగయ్యగూడెం, గాజుల మల్కాపురం, చిదేళ్ల గ్రామల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా సంగ్రామ యాత్రలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేని దుర్మార్గమైన ప్రభుత్వం కేసీఆర్‌ని తెలంగాణ రాష్ట్ర కోసం 1200మంది యువకులు చనిపోయారని ప్రజా వ్యతిరేకంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. సొంత జాగా ఉంటే ఐదు లక్షలు ఇస్తామని సొంత జాగా ఉంటే ఐదు లక్షల ఇస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. యాదవులకు గొర్రెల పథకం, మత్స్యకారులకు చేపల పథకం లాంటి పథకాలను ఆశ చూపి ఓట్లు వేయించుకుంటున్నారన్నారు. మత్స్యకారులకు అందజేస్తున్న చేప పిల్లలలో కూడా కమిషన్లు తీసుకుంటున్నారు. ఆనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలకు బీజేపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల రాములు, మండల నాయకుడు కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలింగంటి వీరేంద్ర, చామకూరి వెంకటేష్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యధికంగా మార్కెట్‌కు ధాన్యం రాక



తిరుమలగిరి, అక్టోబర్ 30, (మనం న్యూస్) : తిరుమలగిరి మార్కెట్ యార్డుకు సోమవారం అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది. ఆదివారం మార్కెట్ బంద్ ఉన్నందున రైతులు సోమవారం తీసుకొచ్చిధాన్యం 36993వచ్చింది. మార్కెట్ క్వింటాల ధర ఆర్ఎన్ఆర్ కరిష్ఠ ధర రూ. 2289/-, కనిష్ఠ ధర రూ. 2400/-, కనిష్ఠధర రూ. 2139/-, ఐఆర్ 6 గరిష్ఠ ధర రూ. 1943, కనిష్ఠ ధర రూ. 1819లు పలికింది.

### 31న మార్కెట్ యార్డుకు సెలవు

మార్కెట్ యార్డుకు అత్యధికంగా సరుకులు వచ్చినందున సరుకులు కాంటాఅయిన తర్వాత ఎగుమతులు దృష్ట్యా వాతావరణం భారీ తుపాన్ హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు 31 మంగళారం రోజున మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. రైతులు సెలవు రోజున మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకరావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ఒకవేళ సరుకులను రైతులు తీసుకొచ్చినట్లయితే కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. తిరిగి మార్కెట్ 1న భుదవారం రోజున ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే సరుకులను మార్కెట్ యార్డు లోపలికి అనుమతించి క్రయ విక్రయాలు జరుగుతాయని తెలిపారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



గరిడేపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాకాల పరమేష్, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు మంగళపల్లి నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, రాంబాబు, సైదులు, వీరబాబు, శ్రీను, సతీష్, పార్టీలో చేరిన వారిలో వెంకటేష్, మైసయ్య, వెంకన్న, లచ్చయ్య, వినోద్, యేసు,దాసు, నరేష్, ఏడుకొండలు, వీరస్వామి తదితరులు ఉన్నారు. ఎల్బీనగర్ గ్రామం నుండి మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామపంచాయితీ చెందిన బీఆర్ఎస్ నాయకులు కర్నె సైదిరెడ్డి, కర్నె వీరారెడ్డిలు వారి అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీని వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు సాముల వెంకట్‌రెడ్డి, యరగాని నాగన్న, ఈడుపుగంటి సుబ్బారావు, లింగయ్య, నాగిరెడ్డి, రజిత, రాఘవరెడ్డి, లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాల్యాద్రి, వెంకన్నలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ వైస్ ఎంపిపి బిజెపిలో చేరిక



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపిలోకి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆ పార్టీ కండువ కప్పుకుంటున్నారు. సోమవారం ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ ఎంపిపి నేరెళ్ల కేతమ్మవెంకన్నలు మంత్రి జగదీష్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చక బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరావు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కేసిఆర్ మాటలు నమ్మి రెండు సార్లు ప్రజలు మోసపోయారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, నోటిఫికెషన్లు వేసి పరీక్షలు నిర్వహించకుండానే ప్రశ్నపత్రాలను అమ్ముకున్నారని, పేదలైన అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తానని చెప్పి, గృహలక్ష్మి అనే కొత్త పథకం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. పెన్ పహడ్ మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాలలో ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టారు. పార్టీ కండువ కప్పుకున్నవారిలో గోగుల మధు, సకినాల వెంకన్న, వెంకన్న, ఆ పార్టీ నాయకులు పందిరి రామిరెడ్డి, సంద్యాల సైదులు, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో ఇచ్చిన హామీలు నెరవేర్చని వైనం



నడిగుడెం, అక్టోబర్ 30, (మనం న్యూస్): సిఎం కేసిఆర్ తన మాయమాటలతో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ఎన్నికల సమయం కావడంతో కొత్త హామీలంటు ప్రజలను మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. సోమవారం అంగవైకల్యంతో బాధపడుతున్న మండలకేంద్రానికి చెందిన పుల్లూరి రాముకు దాత సతీష్ ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పించన్‌లు ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫమైందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని పేద, మధ్యతరగతి ప్రజలు ఎన్నికలు కావడంతో ఓట్లు రాబట్టాలనే కొత్త పంథాను వెతుకుతువస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఇప్పుడు చేసే ఏ జిమ్మిక్కును ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ పార్టీ రాష్టంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి విజయ్, రాజు, గవాస్కర్, అంతయ్య, లింగయ్య, వీరయ్య, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## భరతనాట్యంలో వరల్డ్ రికార్డు సాధించిన మనోజ్ఞ



హుజూర్‌నగర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): పట్టణంలోని గ్రీవ్‌వుడ్ పాఠశాలకు చెందిన తాటి మనోజ్ఞ ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజిక్ అండ్ డాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భాష సాంస్కృతి శాఖ కనకదుర్గమ్మ దేవాలయ శాఖ సంయుక్తంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన భరతనాట్యం లైవ్ కాంటెస్ట్‌లో పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసినందుకు గాను పది ప్రపంచ రికార్డుల్లో తన పేరు నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తుమ్మల మరెడ్డి విద్యార్థి మనోజ్ఞను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మనోజ్ఞ వరల్డ్ రికార్డు సాదించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కామినేని మరయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చాకిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక



నడిగూడెం, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలోని చాకిరాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమవారం చకిరాల గ్రామంలో నిర్వహించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటిని యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేకూరి శివ, ఉపాధ్యక్షులు గంటెపంగు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిలుగా మాతంగి శ్రీను, యాతాకుల వెంకన్న, కోశాధికారిగా చేకూరి నాగరాజు, కార్యదర్శిలుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామి, మాతంగి సత్యం, ప్రచార కార్యదర్శిలుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామి, మాతంగి సత్యం, ప్రచార కార్యదర్శిలుగా పెరుమాల అశోక్, పులిపాటి సుధకార్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ నూతన అధ్యక్షులుగా యాతాకుల సునీల్, ఉపాధ్యక్షులుగా చేకూరి మహేష్, ప్రధాన కార్యదర్శి చేకూరి ఉదయ్, కోశాధికారి రాంపంగు ప్రశాంత్, ప్రచార కార్యదర్శి చేకూరి పురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా బండారు శివాజిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 30, (మనం న్యూస్): రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఏపీఎం మల్లేష్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల ధాన్యంను వెంటనే నిర్వాహకులు కాంటాలు వేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీసీలు పద్మావతి, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలంటే బిజెపినే గెలిపించాలి



మంచిర్యాల, అక్టోబర్ 30, (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రతి సంక్షేమ పథకం ఇంటింటికి చేరాలంటే బిజెపిని గెలిపించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు, మంచిర్యాల అభ్యర్థి వెరబెల్లి సతీమణి స్రవంతి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని రెడ్డి కాలనిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు అన్నదానం



బెల్లంపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): స్థానిక తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ గడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత గెల్లీ జయరాంయాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో హాస్పిటల్ ఇన్చార్జి డాక్టర్ హనీష్, హాస్పటల్ సూపర్వైజర్ సమ్మయ్య, హాస్పిటల్స్ సిబ్బంది, తిలక్ వాకర్స్ అసోసియేషన్ రత్నం, రాజన్న, రంగ రామన్న, నగేష్ కుమార్, వెంకట్ రాజంలు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్‌గా పమేలా సత్పతి

- సిపిగా అభిషేక్ మహంతి




కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 30 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్‌గా అభిషేక్ మహంతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన కలెక్టర్ గోపి, సుబ్బారాయుడులపై ఎన్నికల కమిషన్ వేటు వేయడంతో వారి స్థానాల్లో ఇద్దరు కొత్త అధికారులను నియమించారు. సాధారణ పరిపాలనా విభాగంలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తోన్న పమేలా సత్పతిని కరీంనగర్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. అదే విధంగా రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతికి కరీంనగర్ సిపిగా బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం బదిలీ చేసింది.

## బిజెపి ఇంటింటా ప్రచారం



నస్పూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): నస్పూర్ మున్సిపాలిటిలోని సంగమల్లయ్య పల్లెలో బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చెల్లని పట్టాలిచ్చి పేద ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అని, ఆ పేదల భూములను కబ్జా చేసింది ఎమ్మెల్యే దివాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులని ఆరోపించారు. ఒక్కసారి బీజేపీ కి అవకాశం ఇస్తే ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించే బాధ్యత తమదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నస్పూర్ పట్టణ కన్వీనర్ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఈర్ల సాధనందం, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాషా, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కొండ వెంకటేష్, జిల్లా కార్యదర్శులు రనవేణి శ్రీను, కుర్రే చక్రి, మద్ది సుమన్, పట్టణ నాయకులు అంబాలా సాగర్, తడూరి మహేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సిరికొండ రాజు, నాయకులు బద్రి శ్రీకాంత్, బల్ల వెంకటేష్, తరాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- వినయ్ కుమార్ రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 30, (మనం న్యూస్): ప్రజారంజక పాలన కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్మూర్ నియోజక వర్గంలోని డొంకేశ్వర్, మారంపల్లీ, గంగాసరం, చిన్నయానం, గాదెపల్లీ, నడుకుడ, అన్నారం – సిర్పూర్ గ్రామాల్లో ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ కు ఒక నెల రోజుల్లో మంచి రోజులు రానున్నాయని, కాంగ్రెస్ పాలన కోసం జనం అంతా వేచి చూస్తున్నారని తెలిపారు. ఆర్మూర్‌లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని, ఒక్క నిరుద్యోగి కి ఉద్యోగం రాలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లుంటాయని, ప్రతీ గ్రామం అభివృద్ధి తన బాధ్యత అని చెప్పారు. ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వినయ్ రెడ్డి సతీమణి అనన్య, పార్టీ మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేమ్ సాగర్‌రావు

లక్షెట్టిపేట్, అక్టోబర్ 30, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి కార్యకర్త సన్నద్ధమై సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత తనదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని చెప్పారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల స్కీములను 100 రోజుల్లోపు అమలు చేస్తామని ప్రేమ్ సాగర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండీ అరిఫ్, కౌన్సిలర్ రందేని వెంకటేష్, పార్టీ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, ఎంపీపీ అన్నం మంగ, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, బియ్యాల తిరుపతి, శ్రీధర్, నవాబ్, విజయ్, బి రాజు, అమీర్, షఫీ, బాలు, శ్రీకర్, శంకర్, సర్పంచులు ఎంపిటీసీలు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికలు, పోలింగ్ నిర్వహణపై సన్నద్ధంగా ఉండాలి

- ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమీషనర్ నితేష్ వ్యాస్



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (మనం న్యూస్): శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ఎన్నికలు, పోలింగ్ నిర్వహణపై అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుండి ఉ న్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సీనియర్ డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికలు, పోలింగ్ నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పోలింగ్ సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని, నామినేషన్లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అభ్యర్థికి సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పోలింగ్ రోజు ముందుగానే ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్రూమ్, పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పించాలని, ఈ.వి.ఎం. లను తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ ర్యాండమైజేషన్ అభ్యర్థుల సమక్షంలో చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉన్నట్లయితే సప్లమెంటరీ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బంది తలెత్తినట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, అదనపు ఈ.వి.ఎం., ఏ.వి. ప్యాట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫారం 12డి, పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఈసారి వయోవృద్ధులు, దివ్యాంగులకు అవకాశం కల్పించడం జరిగిందని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి-విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్ళాలని, కంట్రోల్రూమ్, 1950, సి-విజిల్ ద్వారా అందిన దరఖాస్తులు / ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని, రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం – ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని ఆదేశించారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల రూపాయల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐ.టి. అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని, అందుకు సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. చెక్పోస్టుల వద్ద వాహన తనిఖీల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, ప్రకటనలు ఇతరత్రా ప్రచారానికి సంబంధించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, వీటన్నింటినీ వీడియో చిత్రీకరణ చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనానియమావళి ఉల్లంఘించినట్లయితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బడావత్ సంతోష్, 003 బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, 004-మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు, 002-చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, ఎ.సి.పి.లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని శిక్షకులు తిరుపతి అన్నారు. వచ్చే నెల 30 న జరుగనున్న రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నేటి నుండి రెండు రోజుల పాటు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను కొరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించు సమయంలో ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన పనులపై ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీ.వీ. ప్యాట్‌ల వినియోగంపై ఎన్నికలు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కల్పించుటకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నియమావళిని అనుసరించి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలతో పాటు ఎన్నికల సంబంధించిన మెటిరియల్ ను ఆయా పోలింగ్ సిబ్బందికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులు జి. సంతోష్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, డిప్యూటి సి.ఇ.ఓ. రఘువరన్, ఆయా తహశీల్దార్లు, పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఈటల

- నగురం గ్రామం నుంచి ప్రచారం ప్రారంభం
- హనుమాన్ దేవాలయంలో ఈటల దంపతుల ప్రత్యేక పూజలు



జమ్మికుంట, అక్టోబర్ 30, (మనం న్యూస్): హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ సోమవారం ప్రచారాన్ని ప్రారంభించారు. మొదట జమ్మికుంట మండలం నగురం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఈటెల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామంలో బిజెపి శ్రేణులు, ప్రజలు, మహిళలు మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈటల రాజేందర్ ను భుజాలపై ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రతి ఎన్నికలకు ముందు నగురం హనుమాన్ దేవాలయంలో పూజలు చేయడం తనకు సెంటిమెంట్‌గా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సౌపల్లి సంపత్ రావు బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 30, (మనం న్యూస్): హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌కు మద్ధతుగా కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. సోమవారం హుజూరాబాద్ పట్టణానికి చెందిన ముస్లీం యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు మహ్మద్ అప్సర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదే విధంగా కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లాని నురేష్ అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో పార్టీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధే లక్ష్యం పని చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలంగాణలో కాంగ్రెస్




పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో అక్కపల్లి కొంరయ్య, చిగురు పెద్ద రాజయ్య నరిగే రాములు, చిగురు రాజమల్లు, అక్కపెల్లి శ్రీనివాస్, అక్కపెల్లి సంపత్, చిగురు రాజమల్లు, నరిగె మల్లయ్య గొదెం కొంరయ్య, గుండారపు రమేష్, ఎండి హుస్సెన్, చిగురు రాజయ్య, మహ్మద్ సిరాజ్, ఎండి సాధీక్, అబ్దుల్ హాదీ, ఎండి నవాబ్ పాషా, చాంద్పాషా, జాకీర్, గౌస్, అంకూస్, బాబుమీయా, సర్వర్, కరీమా, వహిద, పుత్లీ, చాందిని, ఖుర్షీద్, లాల్ బీ, హసీనా, హామీన, వికిరత్, నాదీయ తదితరులు ఉన్నారు.

## సిరిపురం శ్రీనివాస్‌కు లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రం




మంచిర్యాల, అక్టోబర్ 30 (మనం న్యూస్) : లయన్స్ క్లబ్ అఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను మంచిర్యాల పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంసా పత్రాన్ని ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు చేతుల మీదుగా సిరిపురం శ్రీనివాస్ అందుకున్నారు. గత 28 సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి పేద ప్రజలకు కరోనా సమయంలో ఎంతో కృషి చేసి ఆక్సిజన్ మెషిన్స్ తన స్వంత డబ్బుతో కొనుగోలు చేసి పేద ప్రజలకు ఉచితంగా అందించినందుకు ఈ పురస్కారం సిరిపురం శ్రీనివాస్ కు దక్కింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజిరెడ్డి, వైస్ గవర్నర్ ఎన్‌వి. రావు, లయన్స్ క్లబ్ అంతర్జాతీయ నాయకులు పాల్గొన్నారు.

## 9 వ వార్డులో నడిపెల్లి విజిత్ కుమార్ ప్రచారం



మంచిర్యాల, అక్టోబర్ 30 (మనం న్యూస్): ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే తనయుడు నడిపెల్లి విజిత్ కుమార్ ఓటర్లను అభ్యరించారు. సోమవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్ మున్సిపాలిటీలోని 9వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, దీకొండ అన్నయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వాడి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బాల్క సుమన్



మంచిర్యాల, అక్టోబర్ 30, (మనం న్యూస్): చెన్నూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా చెన్నూరు పట్టణంలోని మార్వాడి భవన్‌లో నిర్వహించిన పట్టణ మార్వాడి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కు ఓటు వేయాలని కోరారు. కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి మరోసారి బిఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన సుమారు 80 కుటుంబాలకు చెందిన గౌడ కుల సంఘం సభ్యులతో బేటీ అయ్యారు. వీరంతా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, బాల్క సుమన్‌కు రానున్న ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేశారు.

## అభివృద్ధిని చూసి చిన్నయ్యకే మరోసారి అవకాశమివ్వండి

- ఎంపి వెంకటేష్ నేత



బెల్లంపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి స్థానికుడైన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే ఆయన స్థానికంగా ఉండక హైదరాబాద్ వెళ్తారని ప్రజల సమస్యలు పట్టించుకోరన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు, చిన్నయ్యను గెలిపించాలని కోరారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు

మహబూబాబాద్, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఉన్నతాధికారులకు నివేదించారు. సోమవారం ఐ.డి.ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఢిల్లీనుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శశాంక వివరిస్తూఎన్నికల సిబ్బందికి విదులు కేటాయించడం జరిగిందని, సప్లిమెంటరీ ఓటర్ల నివేదిక కొరకు ఆరు ఏడు ఎనిమిది ఫారాల పరిశీలన సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని సువిధ అనుమతులను త్వరితగతిన ఇస్తున్నామన్నారు. అనుమతులు ఆన్లైన్ ద్వారా పొందేందుకు పార్టీ ప్రతినిధులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీకై అధికారులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ...నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకోలేని వయోవృద్ధులకు ఇంటి వద్దే అవకాశం

- అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): ఓటు హక్కు వినియోగించుకోలేని వయో వృద్ధులకు ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 80 సంవత్సరములు దాటి పోలింగ్ కేంద్రాలకు రాలేక, ఓటు హక్కు వినియోగించుకోలేక పోతున్న వయవృద్ధులకు దివ్యాంగులకు ఓటుహక్కు వినియోగించుకోనడంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని డోనకల్ నియోజకవర్గం లో ఏడు మండలాలు మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఉన్న 12667దివ్యాంగులకు గాను 10385 ఫారము12డి అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా80 సంవత్సరములు దాటిన వృద్ధ ఓటర్లు 6304 మంది ఉండగా 4175 మందికి 12 డి ఫారంలు అందజేసినట్లు తెలియజేశారు.గతంలో వృద్ధులు దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆటో లలో పోలింగ్ కేంద్రాలకు తరలించే వారిని వీల్ చైర్‌లలో తీసుకెళ్లి ఓటు వేయించడం జరిగేదని ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయలేని వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఓటు అత్యంత విలువైనదని ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తుంచుకొని తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఎలక్షన్ కమిషన్ ప్రధాన ఉద్దేశం అని అందుకొరకే ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని వరలక్ష్మి పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ జిల్లా వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రుద్రారపు ముత్తయ్య సెక్రటరీ జనరల్ సెక్రటరీ ఉల్లి విశ్వనాథ చారి గౌరవాధ్యక్షులు భువనగిరి రవీంద్ర గుప్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగపల్లి రాజలింగం కోట రాంరెడ్డి రాష్ట్ర ఈసీ మెంబర్ కాటి ఉపేందర్ వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా అమ్మితే కఠిన చర్యలు



గార్ల, అక్టోబర్ 30, (మనం న్యూస్): మండలంలో ప్రభుత్వ నిషేదిత గుడుంబాను ఎవరన్న అమ్మిన తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల బయ్యారం సిఐ కె. బాబారావు ఎస్ఐ బానోత్ వెంకన్న హెచ్చరించారు. సోమవారం గార్ల మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నిషేదిత గుడుంబా తయారు చేస్తున్న కొంత మంది ఇండ్లపై పోలీసులు దాడి చేసి సుమారు 500 లీటర్ల బెల్లం పానకాన్ని 15 లీటర్ల గుడుంబాను పట్టుకొని ద్వంసం చేశారు. వచ్చే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు పోలీసులకు సహాకరించాలని కోరారు. ఈ దాడులలో సిఐ బాబారావు ఎస్ఐ వెంకన్నలతోపాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రామస్వామి, లక్ష్మణ్ హోమ్ గార్డు భద్రు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్లు విధులను పక్కాగా నిర్వహించాలి: నర్మద



మహబూబాబాద్, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): స్టాటిస్టిక్ సర్వేలెన్సు టీం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లు విధులను పక్కాగా నిర్వహించాలని జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈఓ ఎంసీసీ అధికారిని నర్మద ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో స్టాటిస్టిక్ సర్వేలెన్సు టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లకు నిర్వహించాల్సిన విధుల పై సిబ్బందికి జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారితో కలిసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ పార్టీ ప్రతినిధులు ప్రచారాల కార్యక్రమాన్ని వీడియోగ్రఫీ చేసేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. చెక్ పోస్టులు సమావేశాలు ర్యాలీలు తదితర కార్యక్రమాల నిర్వహణను పూర్తిస్థాయిలో చిత్రీకరించాలన్నారు. చిత్రీకరించిన వీడియోను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో భద్రపరచాలన్నారు. ఈ సందర్భంగా 13 వీడియో హ్యాండీ కంకెమెరాలను సిబ్బందికి అందజేశారు.ఈ సమావేశంలోరెవెన్యూ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 30, (మనం న్యూస్): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డిని శాలువాతో సన్మానించి మీడియాతో మాట్లాడారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు అనేక లోన్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు అందుబాటులో ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. రైతులు కో ఆపరేటివ్ బ్యాంకు అందించే సబ్సిడీ ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్లు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సన్ డాక్టర్ నాగమణి




మహబూబాబాద్, అక్టోబర్ 30, (మనం న్యూస్): బాల్యవివాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగమణి అన్నారు సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని దైవ కృప ఆశ్రమంలో ఎస్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి పూజారులు మరియు కాజీలకు బాల్యవివాహాల నిర్మూలన అంశంపై పట్టణంలో దైవ కృప ఆశ్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ నాగవాణి విశిష్ట అతిథిగా డెబోర సిడిపిఓ మహబూబ్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం నేరం మరియు వాటిని ప్రోత్సహించే వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారని బాల్య వివాహాలు చేయడం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలు మరియు పిల్లల విద్య వారి మానసిక స్థితిపై చూపు ప్రభావాల గురించి వివరించారు అదేవిధంగా జిల్లాలో పనిచేస్తున్న పూజారులు ముస్లిం మత పెద్దలు కాజీలు వివాహాలు నిశ్చయించే సమయంలో తప్పనిసరిగా వారి వయస్సును నిర్ధారించే సర్టిఫికెట్లు పరిశీలించిన పిదప మాత్రమే ముహూర్తాలు ఖరారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పురోహితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారంపూడి కృష్ణమూర్తి సిద్ధాంతి జిల్లా అధ్యక్షులు జలేంద్రచార్యులు ముస్లిం మత పెద్దలు ఎండి అలంబీర్ ఎండి నయీముద్దీన్ అక్రమ్ భీష్మాచారి మొదలగు మత పెద్దలు పాల్గొని ప్రసంగిస్తూ వారి వారి ప్రాంతాలలో వివాహ ముహూర్తాలు నిశ్చయించే సమయంలో తప్పనిసరిగా వయస్సు నిర్ధారణ కు సంబంధించిన పత్రాలు పరిశీలించిన తర్వాతే వివాహాలు జరిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన సుమారు 80 మంది మహిళలు పాల్గొన్నారు తదుపరి ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ మరియు మగ్గం వరక్స్ కు సంబంధించిన శిక్షణ పూర్తి చేసుకున్న 25 మందికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది మరియు ఐదవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమాన్ని ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మహిళా సాధికారిక సాధనలో భాగంగా ఆర్థికంగా ఎదగాలని తద్వారా వారు వారి పిల్లలను మంచి భవిష్యత్తు గల వారిగా తీర్చిదిద్దడంలో సఫలీకృతులు అవుతారని సూచించడం జరిగింది ఈ విధంగా మహిళలు పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ని మరియు సంస్థ కోఆర్డినేటర్ కరుణ ను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ కరుణ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు ఈ కార్యక్రమంలో దైవ కృప వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ లోకేష్ సంస్థ ప్రతినిధులు అజయ్ కుమార్ ప్రభాకర్ మండలం కోఆర్డినేటర్లు సమరం నాగమణి శిరీష శిక్షణ సంస్థ ట్రైనర్ విజయ్ కుమారి మరియు మత పెద్దలు 80 మంది మహిళలు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు జాప్యం చేయకుండా అభ్యర్థులకు సహకరించాలి

- అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుండి లావాదేవీలు నిర్వహించాలి
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల




భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30, (మనంప్రతినిధి): ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుండి లావాదేవీలు నిర్వహించాల్సి ఉన్నందున బ్యాంకర్లు జాప్యం చేయక సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ప్రారంభించుట, నగదు లావాదేవీలు నిర్వహణ తదితర అంశాలపై ఆదాయపు పన్ను, బ్యాంకు కంట్రోలింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉన్నందున బ్యాంకర్లు పోటీ చేయు అభ్యర్థులకు సహకరించాలని చెప్పారు. నవంబర్ 3వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున పోటీ చేయు అభ్యర్థులు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాల్సి ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ప్రారంభించిన ప్రత్యేక బ్యాంకు ఖాతా నుండి మాత్రమే లావాదేవీలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాంకుల్లో తక్షణ సేవలకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సహాయతను అందచేందుకు అన్ని బ్యాంకుల్లో ప్రేత్యక సేవలు అందించాలని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు టైం చాలా ముఖ్యం కాబట్టి ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలతో సేవలు అందించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఎన్నికల సంఘ నియమ, నిబంధనల మేరకు బ్యాంకు లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంటుందని చెప్పారు. ఏటియంలకు కానీ, ఇతర బ్రాంచిలకు కానీ నగదు రవాణా చేసేందుకు సి విజిల్ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఒక బ్యాంకు ఖాతా నుండి పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు నిర్వహణ పర్యవేక్షణ చేయాలని చెప్పారు. 10 లక్షలకు మించి జరిగే లావాదేవీలపై ఆదాయపుపన్ను శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. లక్ష కంటే ఎక్కువ జమ, చేసినా లేదా నగదు బదిలీ చేసే ఖాతాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు నామినేషన్లో పేర్కొన్న కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అభ్యర్థులు చేయు ప్రతి పైసాకు లెక్కలు పక్కాగా నమోదులు జరుగుతాయని చెప్పారు. అభ్యర్థులు చేయు ప్రతి పైసా ఖర్చు ప్రత్యేక బ్యాంకు ఖాతా నుండి మాత్రమే జరగాలని చెప్పారు. బ్యాంకు ఖాతా ప్రారంభించుటపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో తగు సలహాలు, సూచనలు, సహాయత కొరకు బ్యాంకర్లు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. నగదు లావాలదేవీలపై బ్యాంకర్లు ప్రతి రోజు నివేదికలు అందచేయాలని చెప్పారు. ఆర్టీజిఎస్ ద్వారా ఒక బ్యాంకు ఖాతా నుండి బల్క్‌గా నగదు బదిలీ జరిగే ఖాతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. ఈ సమావేవంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు యన్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, ఎల్డీయం రాంరెడ్డి, ఆదాయపుపన్ను శాఖ నోడల్ అధికారి సింధు, అన్ని బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుపై పార్టీలు స్పష్టతనివ్వాలి

- సిఐటియు రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నేతల డిమాండ్



మహబూబాబాద్, అక్టోబర్ 30, (మనం న్యూస్): జిల్లాలో ఉక్కు, బైరటిస్, సున్నం పరిశ్రమల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో స్పష్టతనివ్వాలని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికలు- కార్మికుల మ్యానిఫెస్టో అంశంపై సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి డిమాండ్లతో పాటు జిల్లా పరిధిలోని అనేక అంశాల మీద చర్చించి వర్కర్స్ మేనిఫెస్టో రూపొందించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, హెచ్.లింగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ జిల్లానే అని అన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, గార్లలో బైరటిస్ పరిశ్రమ, గంగారంలో సున్నం పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. జిల్లాకు కార్మిక శాఖ అధికారిని నియమించాలని, కేసముద్రంలో ఏఎల్ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, క్వారీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, మిర్చి తొడిమెలు తీసే వారిని కార్మికులకు గుర్తించాలని, హమాలి ట్రాన్స్పోర్ట్, స్ట్రీట్ వెండర్స్, మిర్చి తొడిమెలు తీసేటువంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర జనాభాలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతో రూపొందించిన వర్కర్స్ మ్యానిఫెస్టోను పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ రౌండ్ సమావేశంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు సంఘాల జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీను, వాసం దుర్గారావు, నర్రాశ్రావణ్, దేవేందర్, బాబు, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జిల్లా జట్టు కెప్టెన్‌గా ఉప్పరి సిద్దార్థ్



గార్ల, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 సీనియర్ విభాగ బాస్కెట్ బాల్ జట్టుకు గార్ల మండలం జీవంచిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సిద్దార్థ్ ఎంపికై జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు గార్ల బాస్కెట్ బాల్ అసోసియే షన్ సెక్రటరీ సూత్రపు జయశంకర్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో సబ్ జూని యర్స్ అండర్ 13 విభాగంలో గార్ల విశ్వశాంతి విద్యాలయానికి చెం దిన తాళ్లూరి నూతన్ సాయి,గార్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సిరిపంగి అఖిల్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికై హైదరాబాదు నందు 04.10. 2023న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొననున్నారు.రాష్ట్ర స్థాయికి సెలక్టు అయిన ఉప్పరి సిద్దార్థ తాళ్ళూరి సాయి నూతన సిరిపంగి అఖిల్లను గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ రామన్న గార్ల ఎస్సై బానోత్ వెంకన్న గారు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపు లేటి రమేష్ గార్ల మండల బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చలమల నటేష్ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ తోడేటి రాము కత్తుల ప్రశాంత్ జాయింట్ సెక్రెటరీ ఉప్పరి శ్రీనివాస్ బూర్ల శేఖర్ రెడ్డి మల్ల ఉమేష్ ట్రెజరీ ఆశిష్ జైన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పవన్ సుమంత్ గద్దెపాటి నరసింహారావు మహేష్ ఏసమల్ల రాజశేఖర్ ఇజాజ్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపికై మండలానికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలను అన్నారు.

## ఎర్రబెల్లి గెలుపునకు కృషి చేయాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



పెద్దవంగర, అక్టోబర్ 30, (మనం న్యూస్): కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని, దయన్నను గెలిపిస్తాయని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ కార్యక్రమంలో కారు గుర్తుకు ఓటేసి మంత్రి దయన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని, దయన్న గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి గోపాలరావు, సోమేశ్వరరావు, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, యాదగిరిరావు, పాకనాటి సోమారెడ్డి, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, రాజు,సమ్మయ్య, సునీల్ రెడ్డి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

- వీడియా కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 30, (మనం బ్యూరో): రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, నోడల్ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారుల ను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్‌పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిసిఓ విజయకుమారి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్డీవో కిషన్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, ఏసిపి లు గణేష్, ప్రసన్నకుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, కలెక్టర్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, మదన్ గోపాల్, అధికారులు, పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ వద్ద 24 గంటలూ బందోబస్తు

ఖమ్మం, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఇవిఎం స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి, వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటుచేసిన వైరా నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూంను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ బ్యారికేడ్లు, సిసి కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఏర్పాటు చేసిన ప్రతి సిసి కెమెరా పనిచేయునట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 24 గంటల పోలీస్ పహారా ఉండాలన్నారు. తహసీల్దార్ ప్రతిరోజూ స్ట్రాంగ్ రూమ్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వైరా రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు తదితరులు వున్నారు.

## అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే

- మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పాయం వెంకటేశ్వర్లు



కరకగూడెం, అక్టోబర్ 30 (మనం న్యూస్): కరకగూడెం మండలం, పద్మాపురం, అనంతారం, మొగిలితోగు గ్రామాలకి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో,మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి వారు మాట్లాడుతూ. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత హామీలు అని చెప్పి గద్దెక్కిన కెసిఆర్ అన్ని కులాలను విస్మరించి కులానికి ఒక పథకం పేరు చెప్తూ కులాలను విభజించి పాలించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు, డిక్లరేషన్లకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని ఈరోజు కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరారన్నారు.అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను, మరియు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను క్లుప్తంగా వివరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ అన్నారు. ప్రతి పేదవాడి గుండెల్లో హస్తం గుర్తు నిలిచిపోయిందని, దానిని తుడిచి పెట్టడం ఎవరికి సాధ్యం కాదని పేర్కొన్నారు. రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ప్రతి ఒక్క మాట నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగ బండి వెంకటేశ్వర్లు, ఎర్ర సురేష్, చందా నాగేశ్వరరావు, కునసోత్ సాగర్, షేక్ రఫీ, జలగం కృష్ణ, భూక్యారాందాస్, దంచనాల రాజేంద్రప్రసాద్, కోరగట్ల విశ్వనాథం, పడిగా సమ్మయ్య, కోరగట్ల నరేందర్, కొంచెం వీరన్న, పడిగా అశోక్, గాంధర్ల రామనాథం, గోగ్గలి రవి,గొగ్గలి నరసింహారావు, ఎండి హకీమ్,అత్యాసారయ్య, మోకాల పాపారావు, అరె నరసింహారావు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల నియోజకవర్గానికి ప్రథమ పౌరుడు పొదెం వీరయ్య

- స్థానికత అంటే ఏంటో కనీస అవగాహన లేని తెల్లం వెంకట్రావు
- కాంగ్రెస్ పార్టీకి మరోసారి మద్దతు తెలపాలని టిడిపిని కోరుతున్నా
- టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్

భద్రాచలం, అక్టోబర్ 30, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గానికి ప్రథమ పౌరుడు ఎంఎల్ఏ పొదెం వీరయ్య అని టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ పేర్కొన్నారు. శాసనసభ్యులు పొదెం వీరయ్య నివాసంలో జరిగిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు టిడిపి పార్టీ దూరంగా ఉందని, మరోసారి భద్రాచల నియోజకవర్గంలో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. కిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య విజయంలో టిడిపి నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా పొదెం వీరయ్య గెలుపులో కీలక భూమిక వహించాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రావు, నాయకులు స్థిరంగా ఒక పార్టీలో ఉండలేని వారు, స్థానికత గురించి మాట్లాడే నైతిక హక్కులు వారికి లేవని విమర్శించారు. భద్రాచల నియోజకవర్గానికి ప్రథమ పౌరుడు శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆరు నెలల కాలం ఒక వ్యక్తి ఒక ప్రాంతంలో జీవించి ఉంటే, ఆ వ్యక్తికి లోకల్ ఏరియా సర్టిఫికెట్ రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు ఇస్తున్నారని, కనీసం స్థానికత అంటే ఏంటో కూడా బీఆర్ యస్ పార్టీ అభ్యర్థికి ,నాయకుల తెలియటం లేదని అన్నారు. పార్టీ అభ్యర్థిగా ఉన్న వెంకట్రావు ఈరోజు ఎన్నికల్లో ఓట్ల కోసమే వెళ్లిన ప్రతి దగ్గర నేను స్థానికున్ని చెప్పుకుంటున్నాడని, బిఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీకి నియోజకవర్గ ఇన్చార్జిగా,రాష్ట్ర పదవుల్లో ఉన్న వెంకట్రావు నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చడానికి ఆయన ఎంత మేరకు ప్రయత్నం చేశాడో ప్రజకు చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య పార్టీ మారలేదనె దురుద్దేశంతో నియోజకవర్గానికి ఇవ్వవలసిన అభివృద్ధి నిధులు ఇవ్వకుండా, అనేక రకాలుగా శాసనసభ్యులు వీరయ్య పై కక్షతో భద్రాచల ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోకుండా చేసింది అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి, ఇంకా కాలం చెల్లిందని, నవంబర్ 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలు విని మోసపోవద్దు

- బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం, అభివృద్ధి
- బిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి



నేలకొండపల్లి, అక్టోబర్ 30, (మనం న్యూస్): ఎక్కడి వారో ఇక్కడకు వచ్చి చెప్పే మాయ మాటలు విని ప్రజలు మోసపోవద్దని ఎన్నికల అనంతరం వారు ఎవరికీ కనపడరని బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గువ్వలగూడెం, ఆచర్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగడెం, కోరట్లగూడెం, అమ్మగూడెం గ్రామాలలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో కందాళ ఉపేందర్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ మీ సొంత మనిషిగా మీ సాధక బాధలు వింటూ గత ఐదేళ్లుగా మీకు సేవ చేశానన్నారు. మీ అందరి వద్ద గత ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్ ఏమైనా ఉందా? మీ సమస్యల పరిష్కారం కోసం వారి క్యాంప్ ఆఫీస్ కి వెళ్లే అవకాశం ఇచ్చారా? గుర్తు చేసుకోవాలన్నారు. ఏనాడూ వారు ప్రజల గోడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేను లోకల్ వాడిని కావడం వల్లే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. లోకల్ వారికి నాన్ లోకల్ వారికి తేడా ఏంటో మీరే గుర్తించాలన్నారు. ఈ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యేల కంటే భిన్నంగా నేను మీ అందరితో కుటుంబ సభ్యునిగా కలసి పోయానన్నారు. నియోజకవర్గంంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో చెప్పినట్లుగా నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. చెప్పిన మాటలు తూచా తప్పకుండా నిలబెట్టుకునే ఉపేందర్ రెడ్డికి మళ్లీ మీ అందరికీ సేవా చేసే అవకాశం కల్పిస్తారని నిండు మనసుతో ఆశీర్వదిస్తారని, మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత కుమారి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, గండు సతీష్, కోటి సైదారెడ్డి, మంకెనపల్లి రాము, బచ్చలకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

- సిఎం సభను విజయవంతం చేయాలి
- ఎంపి వద్దిరాజు రవిచంద్ర
- ఎంఎల్ఏ వనమాతో కలిసి బిఆర్ఎస్ నాయకులతో సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): సిఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి సోమవారం బిఆర్ఎస్ నాయకులు ముఖ్య కార్యకర్తలతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగూడెంలో వచ్చే నెల 5 వ తేదీన జరిగే బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయడం, వనమాను గెలిపించడం, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని, ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ను సిఎం చేసేందుకు ప్రతిఒక్కరూ చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. పని చేసే వారిని కేసీఆర్ తప్పక గుర్తిస్తారని, వారికి సముచితమైన ప్రాధాన్యతనిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. సిఎం సభలో కార్యకర్తలు,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర కోరారు. వనమాను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించడం, కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా కూర్చోబెట్టడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సుమారు 2గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే వనమాతో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గులాబీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, సభను దిగ్విజయం చేయడం, వెంకటేశ్వరరావును గెలిపించి తిరిగి అసెంబ్లీకి పంపించడం, కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంగా కూర్చోబెట్టేందుకు మనమందరం చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేద్దామన్నారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని, బీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేసే వారి వివరాలు తనతో పాటు పార్టీ పెద్దలందరికి ఎప్పటికప్పుడు తెలుస్తుందని, తప్పకుండా గుర్తింపు లభిస్తుందని, ప్రాధాన్యత ఉంటుందన్నారు. మనమందరం మరింత కృషి సల్పి రాజకీయాలలో 50 ఏళ్లకు పైగా సుదీర్ఘ ప్రయాణం చేసిన వనమాను భారీ ఓట్ల మెజారిటీతో మరోసారి గెలిపిద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తాను మీ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అండగా నిలుస్తానని ఎంపీ వద్దిరాజు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. తనకు కేసీఆరే నాయకుడని, ఆయన మాట ప్రకారమే, బాటలోనే నడుచుకుంటానన్నారు. ఈ ఎన్నికలు తనకు చివరి ఎన్నికలని, ఆశీర్వదించి గెలిపించాల్సిందిగా కొత్తగూడెం ప్రజలకు వనమా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి కోనేరు సత్యనారాయణ(చిన్ని), కొత్తగూడెం మునిసిపల్ వైస్ చైర్మన్ వీ. దామోదర్, బీఆర్ఎస్ ప్రముఖులు కాసుల వెంకట్, సొసైటీ చైర్మన్ మండే వీర హన్మంతరావు, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, కౌన్సిలర్ భీమా శ్రీధర్, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు,డి సిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, లక్కినేని సత్యనారాయణ, రాజుగౌడ్, పూసల విశ్వనాథం, శ్రీరాంమూర్తి, తొట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి దుర్గాప్రసాద్, బరపాటి వాసుదేవరావు, అనుదీప్, కాంపెల్లి కనకేష్ పటేల్, కొసున శ్రీనివాస్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే

- ఎమ్మెల్సీ మధు, తెల్లం వెంకట్రావ్




భద్రాచలం, అక్టోబర్ 30, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తుంది.పట్టణంలోనే కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించిన భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకటరావు, ఎమ్మెల్సీ తాత మధు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తాతా మ. దు మాట్లాడుతూ భద్రాచల ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో సాధ్యమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భద్రాచల ఆలయ అభివృద్ధితో పాటు కరకట్ట పొడిగింపు, సాగునీటి ప్రాజెక్టు, ఐదు పంచాయతీల విలీనం, సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి అన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ను గెలిపించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు. ఇదే సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పద్ధతి మార్చుకోకపోతే టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ప్రజలలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే కార్యక్రమాన్ని చేపడుతున్నాయని కానీ భద్రాచలం నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు తిరుపతిరావు, కొండశెట్టి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు తాండ్ర రమణారావు, సిద్దులు మాస్టర్, ప్రమోద్ కుమార్, రమాకాంత్,రజినీకాంత్ పాల్గొన్నారు.

## ఉచిత సివిల్స్ శిక్షణలో మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం

- మైనారిటీ జిల్లా అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30, (మనంప్రతినిధి): రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ ద్వారా యూ.పి.ఎస్.సి.సి.సాట్ -2024 పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన కొంత మందికి అన్యాయం జరిగిందని భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. యాకుబ్ పాషా ఆరోపించారు. అగష్ట్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా వంద మంది మైనారిటీలకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని పేర్కొన్న అధికారులు, కేవలం 50 మందికి మాత్రమే అవకాశాన్ని కల్పిస్తూ జాబితను రూపొందించటం జరిగిందని, ఏ ప్రాతిపదికన అర్హుల జాబితాను రూపొందించారో స్పష్టత లేకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల అరుహులైన అనేక మంది మైనారిటీ అభ్యర్థులు నిరుత్సాహానికి గురవుతున్నరన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నోటిపికేషన్‌లో ప్రకటించిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ధరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వంద మందికి అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు యాకూబ్ పాషా విలేఖరులకు తెలిపారు.

## ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకుల నియామకం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- ఒక్కో నియోజకవర్గానికి నలుగురు పరిశీలకులు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30, (మనంప్రతినిధి): శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నియోజకవర్గాలలో సహాయ వ్యయ పరిశీలకులను నియమిస్తూ సోమవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఉత్తర్వులు జారీ చేశారు. పినపాక నియోజకవర్గానికి డి మహేష్ కుమార్, ఎన్ సుబ్బారావు, కె రమేష్, ఎ నరేష్ కుమార్ లు ఇల్లందు నియోజకవర్గానికి సిహెచ్ కోటయ్య, జి శ్రీనివాస్ కుమార్, ఆర్ చక్రవర్తి, ఎండి ఖాజా జమీరుద్దీన్ లు, కొత్తగూడెం నియోజకవర్గానికి ఏ నాగరాజు, కే శ్రీనివాసరావు, జి ఉష, జి శివ నందినిలు, అశ్వరావుపేట నియోజకవర్గానికీ కె శంకరాచార్యులు, బి ఏడుకొండలు, ఎస్ డి జాఫర్ అలీ, వంశీకృష్ణలు, భద్రాచలం నియోజకవర్గానికి డి రాజు, టి సుజాత, టి రాహుల్‌లు ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులుగా వ్యవహరిస్తారు. వీరు ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే చేస్తున్న అభ్యర్థుల వ్యయాలను పరిశీలించి నివేదికలను అందచేస్తారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ఫినిష్




భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30, (మనం ప్రతినిధి): నవంబర్ 30 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగియనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 నియోజకవర్గాలను సమస్యాత్మక నియోజకవర్గాలుగా గుర్తించింది. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, పినపాక, అశ్వరావుపేట నియోజకవర్గాలలో నవంబర్ 30 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగుస్తుందని ఎన్నికల కమీషన్ తెలిపింది.

# లంకకు ఫరూఖీ దెబ్బ.. అఫ్గాన్ టార్గెట్ ఎంతంటే..!



మహారాష్ట్రలోని పూణే వేదికగా శ్రీలంక - అఫ్గానిస్తాన్ మధ్య జరుగుతున్న 30వ లీగ్ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లంక తడబడింది. ఆ జట్టులో ఒక్కరంటే ఒక్క బ్యాటర్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోవడంతో లంకేయులు నిర్ణీత 50 ఓవర్లలో 241 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్ పతుమ్ నిస్సంక (60 బంతుల్లో 46, 5 ఫోర్లు) టాప్ స్కోరర్. అఫ్గాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూఖీ నాలుగు వికెట్లు తీసి లంక పతనాన్ని శాసించాడు. ఆదినుంచి లంకను కట్టడి చేసిన అఫ్గానిస్తాన్.. ఈ మెగా టోర్నీలో మూడో విజయం సాధిస్తే పాకిస్తాన్, శ్రీలంకను దాటి ఐదో స్థానానికి చేరే అవకాశం ఉంటుంది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న లంకకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ దిముత్ కరుణరత్నె (15) విఫలమవగా కెప్టెన్ కుశాల్ మెండిస్ (50 బంతుల్లో 39, 3 ఫోర్లు), పతుమ్ నిస్సంక రెండో వికెట్కు 62 పరుగులు జోడించారు. లంకను నిలబెడతారనుకున్న ఈ జోడీని అజ్మతుల్లా విడదీశాడు. నిస్సంక నిష్క్రమించినా కుశాల్.. మిడిలార్డర్ బ్యాటర్ సదీర సమరవిక్రమ (40 బంతుల్లో 36, 3 ఫోర్లు) లు మూడో వికెట్కు 50 పరుగులు జతచేశారు. కానీ ఐదు పరుగుల వ్యవధిలో ఈ ఇద్దరూ నిష్క్రమించడంతో లంక కష్టాల్లో పడింది. మిడిలార్డర్లో చరిత్ అసలంక (28 బంతుల్లో 22, 2 ఫోర్లు), ధనంజయ డిసిల్వ (14)లు పెద్దగా ప్రభావం చూపలేదు. ఏంజెలో మాథ్యూస్ (26 బంతుల్లో 23, 1 ఫోర్, 1 సిక్స్) చివరిదాకా ఉన్నా అతడు బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. లంక లోయరార్డర్ బ్యాటర్ దుష్మంత చమీర (1) విఫలమైనా మహీశ్ తీక్షణ (31 బంతుల్లో 29, 3 ఫోర్లు) ఆదుకోవడంతో లంక స్కోరు 200 మార్కు దాటింది.అఫ్గాన్ బౌలర్లలో ఫజల్లా ఫరూకీ పది ఓవర్లలో 34 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయగా ముజీబ్ ఉర్ రెహ్మాన్ పది ఓవర్లు వేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. రషీద్ ఖాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్లు తలా ఓ వికెట్ పడగొట్టారు.

# ఆ ఒక్కడి వల్లనే ఇంగ్లండ్ ఇలా ఆడుతోంది




ఈ వరల్డ్ కప్లో పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెతకు అద్దం పడుతున్న జట్టు ఇంగ్లండ్. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో దిగిన ఇంగ్లండ్ అత్యంత దారుణమైన ప్రదర్శన చేస్తోంది. ఇప్పటి వరకు ఆరు మ్యాచులు ఆడిన ఈ జట్టు కేవలం ఒక్క మ్యాచ్లో మాత్రమే విజయం సాధించింది. ఈ విజయంతో గాడిన పడిందని ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ తమ పద్ధతి మారలేదని ఇంగ్లండ్ నిరూపించుకుంది. శ్రీలంక చేతిలో దారుణంగా ఓడి, భారత్ను ఢీకొట్టేందుకు లక్నో చేరుకుంది. ఈ మ్యాచులో భారత్ను తక్కువ స్కోరుకే కట్టడి చేసినా కూడా.. మరోసారి ఇంగ్లండ్ బ్యాటర్లు దారుణంగా ఫెయిలయ్యారు. దీంతో ఆ జట్టు ఏకంగా 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ స్టార్ జో రూట్ వల్లనే ఆ టీం ఇలా ఫెయిలవుతోందని టీమిండియా లెజెండ్ గౌతం గంభీర్ అన్నాడు. దీనికి తన వద్ద సరైన కారణం కూడా ఉందన్నాడు. 'ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్ను ఒకసారి చూడండి. అందరూ చాలా ఎగ్రెసివ్గా ఆడేవాళ్లే. కానీ రూట్ అలాంటి ప్లేయర్ కాదు. అందుకే అతని ఫామ్ వల్లనే ఇంగ్లండ్ ఓడిపోతుందని అంటున్నా' అని గంభీర్ వివరించాడు. 'రూట్ ఫామ్లో లేకపోవడం ఆ జట్టు బ్యాటింగ్ లైనప్ను ఇబ్బంది పెడుతోంది. ఆ టీంలో రూట్ యాంకర్ రోల్ పోషించాల్సిన ప్లేయర్. అతని చుట్టూ మిగతా వాళ్లు ఎగ్రెసివ్గా ఆడుకుంటారు. వాళ్లకు ఆ స్వేచ్ఛ రావాలంటే రూట్ ఆడాలి. అతను ఆడకపోతే మిగతా వాళ్లంతా తేలిపోతారు. సీమర్, స్వింగింగ్ డెలివరీలను ఎదుర్కొంటూ ఒత్తిడిని తట్టుకోవడం అందరి వల్లా కాదు' అని గంభీర్ చెప్పాడు. ఈ వరల్డ్ కప్ను రూట్ చక్కగానే ఆరంభించాడు. బంగ్లాదేశ్, న్యూజిల్యాండ్పై హాఫ్ సెంచరీలు బాదాడు. కానీ ఆ తర్వాత సడెన్గా అతని ఫామ్ పూర్తిగా పోయింది. మొత్తం ఆరు మ్యాచుల్లో 175 పరుగులు మాత్రమే చేశాడు. ఇక భారత్పై అయితే తను ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు.

# శ్రీలంకకు భారీ షాక్.. అంకుల్ పెర్సీ అస్తమయం



వన్డే వరల్డ్ కప్లో పడుతూ లేస్తూ ప్రయాణం చేస్తున్న శ్రీలంకకు మరో భారీ షాక్ తాకింది. సుమారు ఐదు దశాబ్దాలుగా శ్రీలంక క్రికెట్కు అతిపెద్ద ఫ్యాన్.. ఆ జట్టు ఎక్కడ క్రికెట్ ఆడితే అక్కడికి వెళ్లి లంకేయులకు మద్దతునిచ్చే అంకుల్ పెర్సీ (డబ్ల్యూ. డి. పెర్సీ జిమ్సన్ మెండిస్ అబేసేకర) కన్నుమూశారు. 87 ఏండ్ల వయసున్న అంకుల్ పెర్సీ గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్నారు. సోమవారం ఆయన తుది శ్వాస విడిచారు. ఈ మేరకు లంక మాజీ క్రికెటర్లు ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. స్వదేశంతో పాటు విదేశాల్లో లంక జట్టు ఎక్కడ క్రికెట్ ఆడితే అక్కడికి వెళ్లి శ్రీలంక జెండాను ఊపుతూ ఆటగాళ్లకు మద్దతునిచ్చే అంకుల్ పెర్సీ ఏడాదిన్నర కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం కూడా చేసింది.

### ప్యూర్ క్రికెట్ ఫ్యాన్..

1936, జూలై 30న లంకలోని బూసాలో జన్మించిన పెర్సీ చిన్ననాటి నుంచే క్రికెట్పై మక్కువ పెంచుకున్నారు. 1948లో ఆస్ట్రేలియా జట్టు లంక (అప్పుడు ఆల్ సిలోన్ పేరు మీద ఆడారు) పర్యటనకు వచ్చినప్పుడు సర్ డాన్ బ్రాడ్మన్ ఆటను చూసి ఆట పట్ల ఆసక్తి పెంచుకున్నారు. కాలేజీ రోజుల్లోనే ఆయన కొలంబోలోని సెయింట్ అలోయూసిస్ కళాశాల తరపున ఆడుతూ తన జట్టుకు సారథిగా కూడా వ్యవహరించారు. ఇదే క్రమంలో లంక జట్టుకు 1979 నుంచి సపోర్టర్గా ఉన్నారు. 2020 వరకూ ఆయన లంకకు బిగ్గెస్ట్ సపోర్టర్. శ్రీలంక ఆటగాళ్లతో అతడికి సత్సంబంధాలున్నాయి.

### ఇంటికెళ్లి కలిసిన రోహిత్..

భారత క్రికెటర్లు విరాట్ కోహ్లీతో పాటు మహేంద్ర సింగ్ ధోనీలు పలు సందర్భాలలో పెర్సీని కలిశారు. 2015లో భారత జట్టు శ్రీలంకలో పర్యటించినప్పుడు కోహ్లీ.. పెర్సీని టీమిండియా డ్రెస్సింగ్ రూమ్కు ఆహ్వానించాడు. కొద్దిరోజుల క్రితమే ఆసియా కప్ ఆడేందుకు శ్రీలంకకు వెళ్లిన భారత సారథి రోహిత్ శర్మ అంకుల్ పెర్సీని కలిసిన విషయం తెలిసిందే. పెర్సీ తన కొడుకు (సంపత్ గారీఫిల్డ్)కు పుట్టిన పిల్లలకు క్రికెటర్ల పేర్లు కలిసేలా నామకరణం చేయడం గమనార్హం. సర్ గారీఫిల్ సోబర్స్తో పాటు సచిన్ టెండూల్కర్ను అమితంగా ఇష్టపడే పెర్సీ.. ఇద్దరు మనవలకు అవింకా గారీఫిల్డ్, సచింక అని పేర్లు పెట్టారు.

# కోహ్లీ బర్త్ డే రోజే ఇండియా-సౌతాఫ్రికా మ్యాచ్..

## గట్టిగా ప్లాన్ చేస్తున్న ఈడెన్ గార్డెన్

భారత క్రికెట్ జట్టు వెటరన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ త్వరలోనే 35వ పడిలోకి అడుగిడబోతున్నాడు. నవంబర్ 5న అతడి పుట్టినరోజు అన్న సంగతి కోహ్లీ ఫ్యాన్స్కు ప్రత్యేకంగా చెప్పాల్సిన లేదు. అయితే ఈసారి కోహ్లీ బర్త్డే మరింత స్పెషల్ కానుంది. అదే రోజు వన్డే వరల్ కప్లో భాగంగా భారత్.. ఈడెన్ గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్ ఆడబోతున్నది. ఈ నేపథ్యంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) కోహ్లీకి సర్ప్రైజ్ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. రన్ మిషీన్ బర్త్ డేను వినూత్నంగా నిర్వహించేందుకు గాను స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చే ప్రేక్షకులందరికీ (సుమారు 70 వేలు) కోహ్లీ ఫేస్ మాస్కులను అందించనుంది. అంతేగాక ఇన్నింగ్స్ మధ్యలో ఫైర్ వర్క్స్, ప్రత్యేకమైన లేసర్ షోను ఏర్పాటు చేయనుంది. ఇది ముగిశాక కోహ్లీ కోసం ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చిన కేక్ను అతడి చేతుల మీదుగా కట్ చేయించేందుకు క్యాబ్ సన్నాహకాలు చేస్తోంది.

ఈ మేరకు క్యాబ్ అధ్యక్షుడు స్నేహాశీశ్ గంగూలీ ఈ విషయాన్ని కన్ఫమ్ చేశాడు. 'అవును.. మేం విరాట్ కోహ్లీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించబోతున్నాం. కోహ్లీ కోసం ప్రత్యేక కేక్ కూడా తయారు చేయించాం. ప్రస్తుతానికి నేను అందుకు సంబంధించిన ఫోటోలను మీకు ఇవ్వలేను. కానీ అది అందరినీ సర్ప్రైజ్ చేసేలా ఉంటుందని మాత్రం హామీ ఇస్తున్నా. ఇన్నింగ్స్ మధ్యలో ఫైర్ వర్క్స్, లైటింగ్ షో కూడా ప్లాన్ చేశాం. సుమారు 70 వేల కోహ్లీ ఫేస్ మాస్కులను అందించబోతున్నాం..' అని తెలిపాడు. నవంబర్ ఐదున ఈడెన్ గార్డెన్లో పూర్తిస్థాయిలో అటెండెన్స్ ఉంటుందని క్యాబ్ భావిస్తోంది. కాగా వన్డేలలో 48 శతకాలు పూర్తిచేసిన కోహ్లీ.. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 49 సెంచరీల రికార్డును ముంబైలో పూర్తి చేసి ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్లో 50వ సెంచరీ చేయాలని కోల్కతా అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.




# సీతారామం బ్యూటీ తెలుగింటి కోడలు కాబోతుందా?

సీతారామం' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల హదయాలను గెలుచుకుంది మరాఠీ సోయగం మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ అవకాశాలను దక్కించుకుంటున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నాని, విజయ్ దేవరకొండ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీపై అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్లో హాట్ టాపిక్గా మారాయి. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ అరవింద్ తాజాగా సైమా వేడుకలో మృణాల్ ఠాకూర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో లావణ్య త్రిపాఠిను హైదరాబాద్కు వచ్చేయమ్మా అని దీవిస్తే తాను తెలుగింటి కోడలు అయిందని, ఇప్పుడు మనాళ్ను కూడా అలాగే దీవిస్తున్నానని అరవింద్ తెలిపారు. దాంతో మనాళ్ ఎవరైనా తెలుగు హీరోతో ప్రేమలో ఉన్నారా అని పలువరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మనాళ్ థాకూర్ క్రేజ్ సౌత్ ఇండస్ట్రీలో బీభత్సంగా ఉంది. మరీ ముఖ్యంగా ఇటీవలే రిలీజైన హాయ్ నాన్న టీజర్లో మృనాళ్ను చూసి మురిసిపోతున్న యూత్ ఎందరో. అంతేకాకుండా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్లోనూ రెప్పపాటు మెరిసింది. ఇక ఈ రెండు సినిమాలు హిట్టయితే మట్టుకు మనాళ్ క్రేజ్ పెరిగినట్లే. దీనితో పాటుగా తమిళంలో శివ కార్తికేయన్- ఏ.ఆర్ మురుగుదాస్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలోనూ మనాళ్నే హీరోయిన్గా ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది.



# కంగనా రనౌత్కు షాక్ మీద షాక్



బాలీవుడ్ 'క్వీన్' కంగనా రనౌత్కు సినిమాలు కలిసిరావడం లేదు. ఆమె చేస్తున్న సినిమాలు వరుసగా నిరాశపరుస్తున్నాయి. గత కొన్నాళ్ళుగా ఆమె నటించిన ఒక్క చిత్రం కూడా బాక్సాఫీసు ముందు నిలబడలేక పోయింది. ఇటీవలే చంద్రముఖి 2 చేసింది. డిజాస్టర్ ఫలితం వచ్చింది. చంద్రముఖి 2 నుంచి తేరుకోకముందే కంగనాకు మరో పరాజయం ఎదురైయింది. కంగనా ప్రధాన పాత్రలో సర్వేష్ మేవారా దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తేజస్'. భారత వాయుసేన కథా నేపథ్యంగా ఈ సినిమా తెరకెక్కింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకి డిజాస్టర్ ఫలితం వచ్చింది. సినిమా చూసిన ప్రేక్షకులు పెదవి విరిచారు. బేసిగ్గా కంగనా సినిమాకి విమర్శకులు ప్రసంశలు దక్కుంతుటాయి. కానీ తేజస్ విషయానికి వచ్చేసరికి వాళ్ళని కూడా మెప్పించలేకపోయింది. ఇక కలెక్షన్స్ చూస్తే బడ్జెట్కి బాక్సాఫీసు నెంబర్స్కి పొంతన లేదు. రెండో రోజు నుంచే నెంబర్స్ దారుణంగా పడిపోయాయి. ఈ ఏడాది డిజాస్టర్స్లో తేజస్ కూడా చేరిపోయిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

మనం సినిమా
manamcinema

# ఇద్దరు స్టార్ హీరోలను ఆప్షన్‌గా పెట్టుకున్న సురేందర్ రెడ్డి..

ఏజెంట్ సినిమా సురేందర్ రెడ్డిని పాతాళానికి పడేసింది. ఎంతలా ఉంటే సినిమా వచ్చి నెలలు దాటుతున్నా.. ఇంకా తదుపరి సినిమాపై ఎలాంటి క్లారిటీ లేదు. మరో వైపు అఖిల్ పరిస్థితి కూడా అంతే ఉంది. ఇక డైరెక్టర్ సురేందర్ రెడ్డి వీలైనంత త్వరగా నెక్స్ట్ సినిమాను ప్రకటించేస్తే బెటర్. ఏజెంట్ రిలీజ్ అయ్యే ముందు వరకు సురేందర్ రెడ్డి సినిమాలకు ఒక క్రేజ్ ఉండేది. స్టైలిష్ యాక్షన్ సినిమాలను తెరకెక్కించడంలో ఆయనకు సాటి ఎవరూ లేరనేది ఇండస్ట్రీ పెద్దలే తీర్మానించారు. ఆయన ఫ్లాప్ సినిమాలు సైతం బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్ల గొట్టిన సందర్భాలున్నాయి. అలాంటిది ఒక్క ఏజెంట్ సినిమాతో ఇన్నాళ్లు సంపా దించుకున్న పేరు ఒక్కసారిగా కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఈ దర్శకుడు అర్జెంటుగా ఓ సినిమాను పట్టాలెక్కించాలి. కాగా ఏజెంట్ కొట్టిన దెబ్బకి ఇప్పుడున్న స్టార్ హీరోలెవ్వరు చాన్స్ ఇచ్చేలా కనిపిం చడం లేదు. దాంతో సురేందర్ రెడ్డి సీనియర్ హీరోతో చర్చలు జరుపుతు న్నారు. ఇంతకీ ఆ సీనియర్ హీరో ఎవరా అనుకుంటున్నారా? అతనే వెంకటేష్. ఈ కాంబోలో సినిమాపై ఎప్పటి నుంచో వస్తున్న వార్తలే అయిన.. ఇప్పుడు పక్కాగా ఈ కాంబో సెట్స్ మీదకు వెళ్తుందని ఇన్సైడ్ టాక్. అయితే ప్రస్తుతం వెంకటేష్ సైంధవ్ సినిమాతో బిజీగా ఉన్నాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న ఈ సినిమాకు హిట్ సిరీస్ సైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు చియాన్ విక్రమ్కు కూడా సురేందర్ రెడ్డి ఓ కథను వినిపించాడట. ఇక విక్రమ్కు కూడా కథ బాగా నచ్చిందట. అయితే ప్రస్తుతం విక్రమ్ చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో తంగళాన్ షూటింగ్ పూర్తి చేసుకోగా.. రీసెంట్గా కొత్త సినిమాను స్టార్ట్ చేశాడు. ఇక దర్శకుడు సురేందర్ రెడ్డి ప్రస్తుతం అటు వెంకటేష్, ఇటు విక్రమ్ కాల్ కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.